# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 274, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -04 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



## విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## 'కేజ్రీవాల్ జీ, యమునా నది నీళ్లు తాగి చూడండి.. ఆసుపత్రికి వచ్చి పరామర్శిస్తా.. రాహుల్ గాంధీ

ఐదేళ్లలో యమునా నదిని శుద్ధి చేస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేసిన కాంగ్రెస్ ఎంపీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ పై సంచలన ఆరోపణలు

మోదీకి కేజ్రీవాల్ కు తేడా లేదని, దళితులను దూరం పెడతారని విమర్శ

న్యూఢిల్లీ: అవినీతిని అంతం చేస్తానని, కొత్త రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేస్తానని

## కుంభమేళా తొక్కిసలాటపై పిల్... విచారణకు నిరాకరించిన సుప్రీంకోర్టు

గత నెల 13 నుంచి యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా

గత నెల 29న మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాట ఘటన

తొక్కిసలాటలో 30 మంది మృతి

## పనామా కాలువపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

త్వరలోనే పవర్ ఫుల్ ప్రకటన ఉంటుందన్న అమెరికా ప్రెసిడెంట్

అవసరమైతే బలవంతంగా స్వాధీనం చేసుకోవడానికీ సిద్ధమనే సంకేతాలు

అమెరికా దురాక్రమణకు భయపడబోమన్న పనామా ప్రెసిడెంట్

నేషనల్ డెస్క్: అమెరికా పౌరుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని చెబుతూ ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచే డొనాల్డ్ ట్రంప్

## సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం

- తెలంగాణ నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామన్న కేంద్రమంత్రి
- కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామన్న కేంద్రమంత్రి
- 2026 లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీని అందుబాటులోకి తెస్తామన్న అశ్వినీ వైష్ణవ్

హైదరాబాద్, : సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్ర రైల్వే శాఖ

## తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం..

మంగళవారం ఉదయం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.

ఎస్సీ వర్గీకరణ నివేదికపై ప్రత్యేకంగా చర్చించేందుకు అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశ పరుస్తున్నారు.

### డిసైడ్ చేసిన సీఎం

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. దీనికి సంబంధించిన డేట్ ను సీఎం రేవంత్ రెడ్డి డిసైడ్ చేశారు. మంగళవారం ఉదయం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు.. ఎస్సీ వర్గీకరణ నివేదికపై ప్రత్యేకంగా చర్చించేందుకు అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశ పరుస్తున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై ఇప్పటికే సిద్ధమైన ఎజెండాను ఖరారు చేయనున్నారు. సమగ్ర ఇంటింటి సర్వే పేరిట కులాల వారీగా ఆర్థిక.. సామాజిక..రాజకీయ స్థితిగతులపై సర్వే నిర్వహించిన ప్రణాళికా విభాగం.. సంబంధిత రిపోర్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలోని మంత్రివర్గ ఉప సంఘానికి సమర్పించింది. అదే సమయంలో ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య న్యాయ కమిషన్ కూడా ఉత్తమ నాయక్తవంలోని మంత్రివర్గ ఉప సంఘానికి ఈ రోజు (సోమవారం) నివేదిక ఇవ్వనుంది. ఇంకోవైపు స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాపై విశ్రాంత అధికారి బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటైన కమిషన్ కూడా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో మంగళవారం సీఎం రేవంత్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించి..

వివరాలు 2లో..

## తెలంగాణలో ఏ సామాజిక వర్గం ఎంత ఉందంటే

రాష్ట్రంలో బీసీ జనాభా 46.25 శాతం, ముస్లిం బీసీ జనాభా 10.08 శాతం

ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం

ఓసీ జనాభా 13.21 శాతం, ముస్లిం ఓసీ జనాభా 2.48 శాతం

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలో ఏయే సామాజిక వర్గాలు ఎంత శాతం ఉన్నాయో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,

## కులగణనపై కాంగ్రెస్ కాకిలెక్కలు.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో బిల్లు పెట్టాలి

పెద్దపల్లి: బీసీ కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. శాసన సభలో లఘు చర్చతో లాభం లేదన్నారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ప్రశ్నించారు. జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపల్లికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మేమెంతుంటే.. మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. దానిప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లింలు.. మొత్తం కలిపి 56 శాతం జనాభా ఉందని చెప్పారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ..

## సీఈసీపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

- మీ రిటైర్మెంట్ తర్వాత మీకు బీజేపీ ఏ పోస్ట్ ఆఫర్ చేసింది?
- గవర్నర్ పోస్టా.. లేక రాష్ట్రపతి పోస్టా?
- మీ కెరీర్ చివరి దశలో ఉంది.. డ్యూటీ సక్రమంగా చేయండి
- గౌరవంగా వీడ్కోలు పలకండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

ఢిల్లీ: ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్.. సీఈసీగా ఉన్న రాజీవ్ కుమార్.. బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి

## తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యాం: రాహుల్ గాంధీ

### తెలంగాణలో 90 శాతం మంది వెనుకబడినవాళ్లేనని వెల్లడి

- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం
- లోక్ సభలో చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగం
- దేశంలో కులగణన ఎందుకు చేయడంలేదన్న రాహుల్



న్యూఢిల్లీ: రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రసంగించారు. దేశంలో కులగణన ఎందుకు చేయడంలేదని ఎన్డీయే ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యామని

## ఢిల్లీలో చంద్రబాబు మీడియా సమావేశం

- కేజ్రీవాల్ ప్రజలను కలుషితం చేయాలని చూస్తున్నారు: ఏపీ సీఎం చంద్రబాబు
- పాలనా వైఫల్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోందని వెల్లడి
- ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని స్పష్టీకరణ



అమరావతి,: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గతరాత్రి ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆయన మిత్రపక్షం బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. తెలుగువారు అధికంగా ఉండే ప్రాంతాల్లో ఎన్నికల సభల్లో పాల్గొన్నారు. ఇవాళ కూడా ఢిల్లీలోనే ఉన్న చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని అన్నారు. ఢిల్లీ మన రాజధాని అని, మనందరి ఆత్మగౌరవం అని ఉద్ఘాటించారు."మనదేశానికి వచ్చే విదేశీయులు ముందుగా వచ్చేది ఢిల్లీకే. గత పదేళ్లుగా పాలనా వైఫల్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ప్రపంచంలోనే అత్యధిక వెదర్ పొల్యూషన్, పొలిటికల్ పొల్యూషన్ ఢిల్లీలోనే ఉంది. చేసినపనులు ఫలితాలు ఇవ్వకపోవడంతో కేజ్రీవాల్ ఏవేవో చెప్పి ప్రజల్ని

## వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లకు భద్రత కల్పించండి



### వైఎస్సార్‌సీపీ హైకోర్టులో పిటిషన్

కార్పొరేటర్లకు రక్షణ కల్పించాలని ఎస్పీకి వినతి పత్రం

గుంటూరు: తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికపై సోమవారం(ఫిబ్రవరి2) ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలిచ్చింది. తమ పార్టీ కార్పొరేటర్లను కిడ్నాప్ చేసే ప్రయత్నం జరుగుతోందని,సోమవారం ఉదయం ఎన్నిక సమయంలో వారు ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు వైఎస్సార్‌సీపీ హైకోర్టులో పిటిషన్ వేసింది. కార్పొరేటర్లకు రక్షణ కల్పించాలని పిటిషన్‌లో వైఎస్సార్‌సీపీ కోరింది. పిటిషన్‌పై హైకోర్టు

## ఇంజనీరింగ్ విద్యలో నాణ్యత పెంపుదలపై దృష్టి సారించండి

- మంత్రి నారా లోకేశ్ ను కలిసిన ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు
- క్యాలెండర్ ప్రకారం రీయింబర్స్ మెంట్ సొమ్ము విడుదలకు వినతి

అమరావతి,: రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఇంజనీరింగ్ కళాశాలల మేనేజ్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు నేడు మంత్రి లోకేశ్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు

# ఢిల్లీలో చంద్రబాబు మీడియా సమావేశం

## మొదటి పేజీ తరువాయి

చేసిన పనులు ఫలితాలు ఇవ్వకపోవడంతో కేజ్రీవాల్ ఏవేవో చెప్పి ప్రజల్ని పొల్యూట్ (కలుషితం) చేయాలని చూస్తున్నారు. ఢిల్లీ గల్లీల్లో మురికినీరు, మంచినీరు కలిసిపోవడంతో ప్రజలు కలుషిత నీరు తాగుతున్నారు. ఢిల్లీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే కనిపిస్తోంది... అదే మైనస్. యమునా నది మొత్తంగా కలుషితమైంది. వాయు కాలుష్యం అయితే భరించలేని స్థితిలో ఉంది. ఢిల్లీకి ఎవరూ వచ్చేందుకు ఇష్టపడటం లేదు. బీజేపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం కనుక ప్రజలు ఆలోచన చేయాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

ఏపీకి మేలు చేసేలా కేంద్ర బడ్జెట్

ఏపీకి అన్ని విధాలా మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంది. ఏఐ, గ్రీన్ ఎనర్జీ వంటి వినూత్నమైన పాలసీలతో మోదీ ప్రభుత్వం ముందుకెళుతోంది. దేశమంటే మట్టికాదోయ్ - దేశమంటే మనుషులోయ్ అని తెలుగుకవి గురజాడ అప్పారావు చెప్పిన సూక్తిని బడ్జెట్ తొలి వ్యాఖ్యాల్లో ప్రస్తావించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అమరావతికి ఈ ఏడాదిలోనే రూ. 15 వేల కోట్లు కేటాయించబోతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇచ్చి కేంద్రం ఆదుకుంటుంది. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,157 కోట్లు

ప్రకటించిన కేంద్రం ఈ బడ్జెట్ లో రూ. 5,936 కోట్లు కేటాయించింది. విశాఖ స్టీల్ ను ఆదుకునేందుకు బడ్జెట్ కు ముందే కేంద్రం రూ. 11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ఈ బడ్జెట్ లో రూ. 3,295 కోట్లు కేటాయించారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, విశాఖ-చెన్నై కారిడార్ కు రూ.285 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు ప్రకటించారు.

ఏపీ అభివృద్ధే లక్ష్యం, విమర్శలు పట్టించుకోం

గత విధ్వంస పాలనతో అభివృద్ధిలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కుపోయింది. విభజనతోనే కాదు... గత ప్రభుత్వ విధ్వంసంతో కూడా ఏపీ దెబ్బతింది. సంపద దోచుకునేవాళ్లు కాదు... పంచేవాళ్లు కావాలి. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాము. 7 నెలల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాము. 15 % వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళుతున్నాము. దావోస్ పర్యటన విజయవంతమైంది. పలు అంతర్జాతీయ పరిశ్రమలు ఏపీకి రాబోతున్నాయి. ఉద్యోగ, ఉపాధి కల్పన ధ్యేయంగా అడుగులు వేస్తున్నాం. అభివృద్ధి , సంక్షేమం రెండూ సమానంగా ప్రజలకు అందిస్తున్నాము. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, అగ్రికల్చర్, జీరో పావర్టీ, ఎంఎస్ఎంఈల విషయంలో కేంద్రం ఆలోచనలకు తగ్గట్టు ఏపీ అనుసరిస్తోంది. కొందరు రాజకీయ లబ్ధి కోసం బడ్జెట్‌లో ఏపీకి చేసిన కేటాయింపులపై విమర్శలు చేస్తున్నారు. బడ్జెట్‌లో ఏపీ పేరు ప్రస్తావనపై మాట్లాడుతున్నారు. కేంద్రం మన రాష్ట్రానికి నిధులు కేటాయించి ఆదుకోవడం ముఖ్యం కానీ ప్రతిసారీ పేరు చెప్పాల్సిన అవసరం లేదు. కేంద్రం ఇచ్చే చేయూతతో దేశంలోనే ఏపీని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం... అని చంద్రబాబు వివరించారు.

# ఇంజనీరింగ్ విద్యలో నాణ్యత పెంపుదలపై దృష్టి సారించండి

## మొదటి పేజీ తరువాయి

ఉండవల్లి నివాసంలో ఇంజనీరింగ్ కళాశాలల మేనేజ్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు నేడు మంత్రి లోకేశ్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని, ప్రాథమికస్థాయి నుంచే పరివర్తన తేవాలన్నది తమ లక్ష్యమని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యలో గత 10 సంవత్సరాలుగా సంస్కరణలు లేవని, తాను హెచ్ ఆర్ డి మంత్రి అయ్యాక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. విద్యావ్యవస్థలో నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తీసుకురావాలన్నది తమ ఉద్దేశంగా పేర్కొన్నారు. సంస్కరణలు అమలుచేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని, చర్చలు, సంప్రదింపుల ద్వారానే ఏదైనా విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ ఏడాది ఆర్టీఎఫ్ స్కాలర్ షిప్ లకు సంబంధించి తొలి విడతలో రూ.788 కోట్లకు గాను, ఇప్పటికే 571.96 కోట్లు విడుదల చేశామని, రెండు, మూడు రోజుల్లో మిగిలిన 216.04 కోట్లు కూడా విడుదల చేస్తామని తెలిపారు. కాలేజీలు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్, ఆర్ అండ్ డీ,

ఇన్నొవేషన్స్ పై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్లేస్ మెంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకురావాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించి ఇంజనీరింగ్ విద్య నాణ్యత పెంచేందుకు అందరి అభిప్రాయాలు తీసుకుంటామని లోకేశ్ అన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల ప్రతినిధులు మాట్లాడుతూ... ఇంజనీరింగ్ విద్యార్థులకు సంబంధించి ఫీజు రీఎంబర్స్ మెంట్ సొమ్మును ఎప్పటికప్పుడు క్యాలండర్ ప్రకారం విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫీజులు గిట్టుబాటుగా లేవని, వాటిని సవరించాలని కోరారు. ఈ విషయంలో ముందస్తుగా కసరత్తు ప్రారంభించాలన్నారు. ఎంసెట్ షెడ్యూలును నిర్ణీత సమయం ప్రకారం విడుదల చేయాలని, ఎంసెట్ లో 3 కౌన్సిలింగ్స్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో చదివిన విద్యార్థుల ప్లేస్ మెంట్స్ విషయంలో ప్రభుత్వం చొరవచూపాలని, ఇందుకోసం స్టేట్ లెవల్ జాబ్ మేళా తో సహా యూనివర్సిటీల్లో ఆయా కంపెనీలను రప్పించి జాబ్ మేళాలు నిర్వహించాలన్నారు. అటెండెన్స్ విషయంలో వెయిటేజి విధానాన్ని అమలుచేస్తే సత్ఫలితాలు ఉంటాయని సూచించారు. తద్వారా విద్యార్థుల్లో మోటివేషన్ వచ్చి హాజరుశాతం పెరిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రిసర్చ్ (ఎన్ఐటీటీఆర్) ను పునరుద్దరించాలని, వీలైతే 3చోట్ల ఈ కేంద్రాలను ఏర్పాటుచేసి అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేషనల్ క్రెడిట్ అండ్ క్వాలిటీ ఫ్రేమ్ వర్క్ (ఎన్ సీక్యూఎఫ్) కు లోబడి మైక్రో సర్టిఫికేషన్ ను అమలుచేయాలని సూచించారు.

# కులగణనపై కాంగ్రెస్ కాకిలెక్కలు..
# బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో బిల్లు పెట్టాలి

రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇండ్లు, 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలిందని చెప్పారు. 2014లో నాటి సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 1.03 కోట్ల ఇండ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలిందని వెల్లడించారు. అప్పుడు నాలుగేండ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇండ్లు, పెరిగాయి. 2014-2024 వరకు పదేండ్లలో ఎన్ని ఇండ్లు, ఎంత జనాభా పెరిగి ఉండాలన్నారు. ఎన్ని కుటుంబాలు పెరగాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని, రాష్ట్ర జనాభా 3 కోట్ల 70 లక్షలు అని చెబుతున్నదని తెలిపారు. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇండ్లు పెరిగితే.. 2014 నుంచి పదేండ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుందని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరమని చెప్పారు. ఇది ఎంతవరకు సబబని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలన్నారు. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు

నిర్వహించాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్, కర్ణాటకలో చేసిందని విమర్శించారు. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సకల జనుల సర్వేకు, ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తున్నదని చెప్పారు. సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కువ అని తేలిందని, ఇప్పుడు చాలా ఎక్కువగా కనిపిస్తున్నదని వెల్లడించారు. దీని వెనుకున్న మతలబు ఏమిటో ప్రభుత్వం చెప్పాలన్నారు. కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా తగ్గుతుందా అని ప్రశ్నించారు. సకల జనుల సర్వే ద్వారా కేసీఆర్ మొదటి అడుగు వేశారని, ఆ సర్వే డేటా ఆధారంగా కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. తెలంగాణ జాగృతి, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు చేసిన ఉద్యమాల వల్ల బీసీ జనాభా వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేసిందన్నారు. దీన్ని ప్రజాస్వామికవాదులంతా స్వాగతించాలని చెప్పారు. తెలంగాణ జాగృతి ఉద్యమాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. డెడికేటెడ్ కమిషన్ ద్వారానే కులగణన జరగాలని కోరినా ప్రభుత్వం ప్లానింగ్ శాఖ చేత సర్వే చేయించిందని విమర్శించారు. సర్వే సరిగ్గా జరలేదని ప్రతి ఒక్కరి మనసుల్లో ఉందని చెప్పారు. తమ ఇండ్లకు సర్వే కోసం రాలేదని ప్రతీ గ్రామంలో చాలా మంది అంటున్నారని వెల్లడించారు. సర్వే సరిగ్గా జరగకపోతే డేటా వాస్తవమైనదా కాదా అన్న అనుమానాలు కలుగుతున్నాయని వెల్లడించారు. బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం సర్వే డేటాను సమీక్షకు పెట్టాలని డిమాండ్ చేశారు. 3.5 కోట్ల సర్వే పత్రాలను ప్రజల స్క్రూటినికి అందుబాటులోకి పెట్టాలని, స్క్రూటినీకి 15 రోజుల సమయం ఇవ్వాలన్నారు. అసెంబ్లీలో దీనిపై కేవలం స్వల్పకాలిక చర్చ పెడుతామని ప్రభుత్వం చెప్పడం బాధాకరమని చెప్పారు. బీసీలంటే అంత చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. చిన్న చర్చ పెట్టి ఏం లాభం చేస్తారని నిలదీశారు. బీసీ అంశాలు, ఎస్సీ వర్గీకరణ అంశంలో రాజకీయాలు తగదన్నారు.

# 'కేజ్రీవాల్ జీ, యమునా నది నీళ్లు తాగి చూడండి..
# ఆసుపత్రికి వచ్చి పరామర్శిస్తా.. రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: అవినీతిని అంతం చేస్తానని, కొత్త రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేస్తానని రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అరవింద్ కేజ్రీవాల్ చివరకు నరేంద్ర మోదీకి దూప్ లాగా మారిపోయాడని రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాహుల్ గాంధీ ఆమ్ ఆద్మీ నేతపై మండిపడ్డారు. ఐదేళ్లలో యమునా నదిని శుద్ధి చేస్తానని కేజ్రీవాల్ హామీ ఇచ్చి పదేళ్లు గడిచాయని చెప్పారు. యమునా నది శుద్ధి అయినట్లేనా అని ప్రశ్నించారు. దమ్ముంటే యమునా నది నీటిని తాగాలని కేజ్రీవాల్ కు సవాల్ విసిరారు. ఆయన నిజంగానే తాగితే తర్వాత ఆసుపత్రికి వెళ్లి పరామర్శిస్తానని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. ఆ నీరు తాగితే ఆసుపత్రిలో చేరాల్సిందేననే చెబుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ కు, ప్రధాని నరేంద్ర మోదీకి తేడా లేదని, ఇద్దరూ ఒకటేనని రాహుల్ ఆరోపించారు. ఇటు ఆప్ లో, అటు బీజేపీలో.. రెండు పార్టీలు కూడా దళితులను దూరం పెడతాయని, పార్టీ అగ్ర నాయకత్వంలో ఒక్క దళితుడికీ చోటు లేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆప్ లో చూసుకున్నట్లయితే కేజ్రీవాల్ సహా తొమ్మిది మంది పేర్లు మాత్రమే వినిపిస్తాయని, అందులో ఒక్కరు కూడా దళిత వర్గానికి చెందిన వారు లేరని విమర్శించారు. మోదీకి, కేజ్రీవాల్ కు మధ్య ఉన్న తేడా కేవలం ఒక్కటేనని, మోదీ ఓపెన్ గా మాట్లాడతారు కేజ్రీవాల్ మౌనంగా ఉంటారని చెప్పారు. అవసరమైన సందర్భాలలో కూడా కేజ్రీవాల్ బయటకు వచ్చి మాట్లాడరని రాహుల్ మండిపడ్డారు. ఢిల్లీ ఎన్నికలు ఐకమత్యానికి, ద్వేషానికి మధ్య జరుగుతున్న పోరాటమని రాహుల్ గాంధీ చెప్పారు. రెండు పార్టీలు, రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్న పోరాటమని వివరించారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో ద్వేషాన్ని వెదజల్లే బీజేపీకి, ఐకమత్యంతో ప్రేమను పంచే కాంగ్రెస్ పార్టీకి మధ్య పోరు అని చెప్పారు. ప్రస్తుతం పదవిలో ఉన్నారు కాబట్టి మోదీ పేరు చాలాచోట్ల వినిపిస్తోందని, పదవి నుంచి దిగిపోయాక ఎవరూ ఆయనను తలుచుకోరని రాహుల్ చెప్పారు. మహాత్మా గాంధీ, గాడ్సేలలో ఎవరూ గాడ్సేను తలుచుకోరని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# కుంభమేళా తొక్కిసలాటపై పిల్...
# విచారణకు నిరాకరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: గత నెల 13 నుంచి యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జరుగుతున్న విషయం తెలిసిందే. 45 రోజుల పాటు జరిగే ఈ కుంభమేళా ఈ నెల 26 వరకు కొనసాగనుంది. అయితే, గత నెల 29న (బుధవారం) తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. మౌని అమావాస్య సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఒకేసారి తరలిరావడంతో సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ దుర్ఘటనకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. విశాల్ తివారీ అనే న్యాయవాది ఈ వ్యాజ్యాన్ని వేశారు. కాగా, దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ పిల్ ను స్వీకరించడానికి నిరాకరించింది. ఇది ఒక దురదృష్టకర సంఘటనగా సుప్రీంకోర్టు పేర్కొంది. అలాగే పిల్ వేసిన న్యాయవాదికి కూడా సూచనలు చేసింది. అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని స్పష్టం చేసింది. అటు ఈ తొక్కిసలాట ఘటనపై స్పందించిన యూపీ ప్రభుత్వం... మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని ప్రకటించింది. అయితే, ఈ ఘటనపై ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. ఇందులో భాగంగా ఈ ఘటనపై పార్లమెంట్‌లో విచారణ జరపాలని, మృతుల సంఖ్యపై పూర్తి సమాచారాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు పార్లమెంట్‌లో నిరసనకు సైతం దిగాయి.

# పనామా కాలువపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

నేషనల్ డెస్క్: అమెరికా పౌరుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని చెబుతూ ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచే డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. అమెరికాలోకి అక్రమ వలసలను అడ్డుకోవడం లేదంటూ పొరుగు దేశాలైన కెనడా, మెక్సికోలపై పన్నులు విధించారు. తాజాగా పనామా కాలువపై చైనా జోక్యాన్ని తప్పుబడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఎన్నికల ప్రచారంలో ట్రంప్ పలుమార్లు పనామా కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. పనామా కాలువ విషయంలో త్వరలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయని తాజాగా వెల్లడించారు. అవసరమైతే బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలిచ్చారు. అదేసమయంలో ఇందుకోసం బలగాలను ఉపయోగించాల్సిన అవసరం ఉండకపోవచ్చని ట్రంప్ చెప్పారు.

ఏంటీ పనామా కాలువ వివాదం..?

వాణిజ్య నౌకల రాకపోకలకు పనామా కాలువ అత్యంత కీలకం. పనామాతో అమెరికా ఒప్పందం కుదుర్చుకుని ఈ కాలువను 1914 లో నిర్మించింది. 1999 లో కాలువను పనామాకు అప్పగించింది. ఆ తర్వాత కాలువపై చైనా జోక్యం పెరిగిపోయిందని అమెరికా ఆరోపణలు గుప్పించింది. తమ నౌకల నుంచి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తోందంటూ పనామాపై విమర్శలు చేసింది. ఫీజులు తగ్గించకపోతే కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని పలు సందర్భాలలో హెచ్చరించింది. తాజాగా ట్రంప్ తీవ్రమైన ఆరోపణలు చేశారు. పనామా కాలువను పరోక్షంగా చైనా నిర్వహిస్తోందని, అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. అందుకే పనామా కాలువను తిరిగి స్వాధీనం చేసుకోబోతున్నామని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, అగ్రరాజ్యం అమెరికా దురాక్రమణకు భయపడబోమని, ఈ విషయంలో అమెరికాతో చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పనామా ప్రెసిడెంట్ జోస్‌రౌల్ ములినో తేల్చిచెప్పారు.

## సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం

**హైదరాబాద్, :** సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ నుండి మరిన్ని వందే భారత్ రైళ్లను నడుపుతామని తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యమవుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణలో 1,026 కిలోమీటర్ల మేరకు కవచ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2026 నాటికి దేశమంతటా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయని ఆయన తెలియజేశారు. పేదల కోసం తాము నమో భారత్ రైళ్లను నడుపుతున్నామని, త్వరలో దేశమంతటా దాదాపు వంద నమో భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించారు.

## తెలంగాణలో ఏ సామాజిక వర్గం ఎంత ఉందంటే

**హైదరాబాద్, :** తెలంగాణ రాష్ట్రంలో ఏయే సామాజిక వర్గాలు ఎంత శాతం ఉన్నాయో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో వెల్లడైంది. ఈ అంశంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్‌గా ఉన్న బీసీ ఉప సంఘానికి ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నోడల్ అధికారి అనుదీప్ దురిశెట్టి సర్వే నివేదికను అందజేశారు. సర్వేలో 96.9 శాతం మంది లేదా 3.54 కోట్ల మంది పాల్గొన్నారు. 3.1 శాతం మంది లేదా 16 లక్షల మంది సర్వేకు అందుబాటులో లేకుండా దూరంగా ఉన్నారు. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో బీసీ జనాభా 46.25 శాతంగా ఉంది. ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం, ఓసీలు 15.79 శాతం ఉన్నారు. సర్వేలో వెల్లడైన వివరాల ప్రకారం, తెలంగాణలో మొత్తం 1,15,79,457 కుటుంబాలు ఉన్నాయి. ఈ సర్వేలో 1,12,15,134 (96.4 శాతం) కుటుంబాలు పాల్గొన్నాయి. సర్వేకు దూరంగా 3,64,323 (3.1 శాతం) కుటుంబాలు ఉన్నాయి. సర్వేలో 3,54,77,554 కోట్ల జనాభా పాల్గొంది. సర్వేకు దూరంగా 16,00,000 మంది ఉన్నారు. జనాభాలో పురుషులు 1,79,21,183 (50.51 శాతం) మంది, మహిళలు 1,75,42,597 (49.45 శాతం) మంది ఉండగా, థర్డ్ జెండర్ 13,774 (0.04 శాతం) మంది ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా చూస్తే బీసీ జనాభా 1,64,09,179 (46.25 శాతం), ఎస్సీ 61,84,319 (17.43 శాతం), ఎస్టీ 37,05,929 (10.45 శాతం), ఓసీ 47,21,115 (13.21 శాతం), ముస్లిం బీసీ 35,76,588 (10.08 శాతం), ముస్లిం ఓసీ జనాభా 8,80,424 (2.48 శాతం) ఉన్నారు.

# తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యాం: రాహుల్ గాంధీ

## మొదటి పేజీ తరువాయి

దేశంలో కులగణన ఎందుకు చేయడంలేదని ఎన్డీయే ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యామని అన్నారు. తెలంగాణలో 90 శాతం మంది వెనుకబడినవాళ్లేనని తెలిపారు. ఇక, రాష్ట్రపతి ప్రసంగంలోని అంశాలు ప్రతి సంవత్సరం ఒకేలా ఉంటున్నాయని విమర్శించారు. మేకిన్ ఇండియా పథకం ఉద్దేశం మంచిదేనని, కానీ ఇప్పటిదాకా ఆ పథకంతో ఒరిగిందేమీలేదని వ్యాఖ్యానించారు. మేకిన్ ఇండియా ఆచరణలో ప్రధాని నరేంద్ర మోదీ విఫలమయ్యారని రాహుల్ గాంధీ అన్నారు. చాలా సంస్థలు ఉత్పాదనలు పెంచడానికి ప్రయత్నించాయని, కానీ తయారీ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోలేకపోయిన విషయం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ప్రస్తుతం మొత్తం ఉత్పత్తులను చైనాకు అప్పగించామని అన్నారు. ఉత్పత్తుల పెంపుపై భారత్ దృష్టి సారించాలని సూచించారు. సాఫ్ట్ వేర్ విప్లవం గేమ్ చేంజర్ లా నిలుస్తుందని రాహుల్ అభిప్రాయపడ్డారు. 60 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా జీడీపీ పడిపోయిందని... 2014లో 15.3 శాతం ఉన్న జీడీపీ 12.6 శాతానికి పడిపోయిందని వివరించారు. ఏఐలో భారత్ కంటే చైనా పదేళ్లు ముందుందని తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల ముందు అకస్మాత్తుగా 70 లక్షల ఓట్లు పెరిగాయని, ఓటర్ల సంఖ్య ఉన్నట్టుండి ఎందుకు పెరుగుతోందో ఈసీ చెప్పాలని అన్నారు.

# సీఈసీపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

## మొదటి పేజీ తరువాయి

సీఈసీగా ఉన్న రాజీవ్ కుమార్.. బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి అమ్ముడుపోయారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి నేటితో(సోమవారం)తెరపడనుంది. ఈ నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్.. సీఈసీని రాజీవ్ కుమార్‌ను టార్గెట్ చేస్తూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన కేజ్రీవాల్.. 'ఎన్నికల కమిషన్ అనేది ఈరోజు బీజేపీకి దాసోహమైంది. కేంద్ర ఎన్నికల కమిషన్‌ను చూస్తే మనకు అదే కనబడుతుంది. అసలు ఎన్నికల కమిషన్ అనేది ఉనికిలో ఉన్నట్లు కనబడుటం లేదు. ఇది ప్రజల మనస్సుల్లో తలెత్తున్న ప్రశ్న. రాజీవ్ కుమార్ జీ.. మీరు సీఈసీగా ఉన్నారా? లేదా? మీరు సీఈసీ బాధ్యతల్ని తప్పుకోవడానికి ఈనెలే చివరిది అనుకుంటా.మీకు బీజేపీ ఏ పోస్టును ఆఫర్ చేసిందేంటి? మీ రిటైర్మెంట్ తర్వాత గవర్నర్ పోస్టును ఆఫర్ చేశారా.. లేక రాష్ట్రపతి పోస్టును ఎరగా వేశారా? అంటూ కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. 'రాజీవ్ కుమార్ జీ.. మీకు నాదొక విన్నపం.. నా రెండు చేతులు జోడించి మిమ్మల్ని అభ్యర్థిస్తున్నా. మీ డ్యూటీ మీరు చేయండి. సీఈసీ బాధ్యతల నుంచి ఉన్నతంగా తప్పుకోండి. అది మీకు చాలా మంచిది. మీ కెరీర్ చివరి దశలో ఉంది. దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. అంతే కానీ దేశాన్ని నాశనం చేయకండి' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలో బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ.. ఓటర్లకు డబ్బులు పంచుతూ ప్రలోభాలకు గురిచేస్తున్నా ఎన్నికల కమిషన్ మాత్రం చూస్తూ ఉండిపోవడం తప్పితే చర్యలు ఏమీ తీసుకోవడం లేదన్నారు కేజ్రీవాల్. కాగా, ఫిబ్రవరి 5 వ తేదీ(బుధవారం) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో ఈసారి ఆప్-బీజేపీల మధ్య ప్రధాన పోటీ ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే రెండు సార్లు ఢిల్లీ పీఠాన్ని అధిరోహించిన ఆప్.. ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తోంది. అదే సమయంలో బీజేపీ మాత్రం? ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తోంది. దీనిలో భాగంగా ఆప్ ఢీటుగా ప్రచారం చేసింది బీజేపీ.

# వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లకు భద్రత కల్పించండి

## మొదటి ప

# మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి గారి చేతుల మీదుగా మీనాక్షి ప్లానింగ్స్ అండ్ డిజైనింగ్ నూతన షాప్ ఓపెనింగ్

జిన్నారం(జనం రిపోర్టర్ ):జిన్నారం మండలంగడ్డపోతారం మున్సిపల్ గడ్డపోతారం గ్రామం గవర్నమెంట్ హై స్కూల్ పక్కన మీనాక్షి ప్లానింగ్ డిజైనింగ్ షాపు ఓపెనింగ్ ముఖ్య అతిథులుగా మాజీ

సర్పంచ్ ప్రకాష్ చారి ఓపెన్ చేయడం జరిగింది దీనికి పాల్గొన్నవారు జిన్నారం మండల్ మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్ మద్దూరి పెంటేష్. వేణు. నారబోయిన కుమార్ నారబోయిన శ్రీనివాస్ పెండలి బాబు బిక్షపతి పాల్గొనడం జరిగింది



# 10న MLC అభ్యర్థి KS లక్ష్మణరావు నామినేషన్

గుంటూరు(జనం రిపోర్టర్ ):కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి లక్ష్మణ రావు ఈనెల 10వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఫిబ్రవరి 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థిగా లక్ష్మణరావు పోటీ చేస్తున్నారు. గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 10వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు సభ నిర్వహించి అక్కడి నుంచి భారీ ప్రదర్శనగా జిల్లా కలెక్టరేట్కు వెళ్లి అక్కడ నామినేషన్ దాఖలు చేయనున్నామన్నారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిగురుపాటి విజయ రాణి మరియు కేకే రాజు గారి సహకారంతో నిరుపేదలకు భోజనం పంపిణీ

పొదిలి(జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేముసైతం అనే కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు యాచకులకు భోజనం పంపిణీ ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమం ఇక మంచిన పల్నాడు జిల్లా నరసరావుపేట వాస్తవ్యులు చిగురుపాటి విజయ రాణి గారు మరియు వారి నాన్నగారైన కేకే రాజు గారు కూడా ప్రతినెల ఫౌండేషన్ తరపున భోజనం కార్యక్రమం చేస్తూ వస్తున్నారు ప్రతినెల లాగానే ఈ నెల కూడా భోజనం పంపిణీ ఫౌండేషన్ నిర్వాహకులకు ఇవ్వడం జరిగింది ఈ భోజనాన్ని ఈరోజు పొదిలి పెద్ద బస్టాండ్ లోని తిరుగుతున్న నిరుపేదలకు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ నరసింహారావు మరియు ఆంజనేయులు మరియు రాధ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. భోజనం అందుకున్న నిరుపేదలు భోజనం అందించిన చిగురుపాటి విజయరాన్ని మరియు కేకే రాజు గారిని చల్లగా ఉండాలని దీవించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు తీవ్ర అన్యాయం

ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ( ఎమ్మెల్యే మక్తల్) ఆదేశానుసారం కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్ష స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ మన మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి ర్యాలీగా వెళ్లి గాంధీచౌక్ లో కేంద్ర వైఖరికి నిరసనగా ప్రధానమంత్రి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశమంటే మట్టి బీహార్లి కాదోయ్, దేశమంటే తెలంగాణ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం, రాష్ట్ర పట్ల కేంద్ర ప్రభుత్వం కుట్రపూరిత వివక్షత చూపుతుంది నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పరమేష్, నల్గొండ శ్రీనివాసులు, రహమతుల్లా, తులసిరాజు యాదవ్, మరియు నాయకులు పాల్గొన్నారు.

# నేడు అమరచింతలో ఉచిత కంటి పరీక్ష శిబిరము

అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):అమరచింత మండల పరిసర గ్రామాల ప్రజలకు కందూరు రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ క్లబ్ మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో నేడు అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రి లో ఉచిత కంటి పరీక్షా శిబిరము నిర్వహిస్తున్నట్లు.దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా తెలిపారు. వృద్ధులకు కంటి సమస్యలపై బాధపడుతున్న వారికి ఈ శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని ఒకవేళ కంటి శుక్లాలు ఉంటే ఈ బాధితులకు మహబూబ్ నగర్ కందూరు రామ్ రెడ్డి కంటి ఆస్పత్రికి తీసుకువెళ్లి ఆపరేషన్ చేసి తిరిగి గమ్యస్థానానికి తీసుకొని వస్తారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శిబిరానికి హాజరయ్యే వారు తప్పకుండా తమ గుర్తింపు కార్డును తీసుకొని రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్ వెంకటన్న సాంబశివుడు కురుమన్న శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసులు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్. హెచ్. ఎఫ్. డి . సీ. అక్రమ వసూళ్లను ఆపాలి .. అమీర్ హంజా

పొదిలి(జనం రిపోర్టర్ ):ఈరోజు ఒంగోలులోనీ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఎన్. హెచ్. ఎఫ్. డి. సి. రుణాల రికవరీ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరిన మదర్ దెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ అమీర్ హంజా..

## వివరాలలోకి వెళితే..

ప్రకాశం జిల్లాలో కేంద్ర ప్రభుత్వం మిత్రులతో ఏ.పీ. దివ్యాంగుల కార్పొరేషన్ వారి సూచనలతో నడవలేని, కనపడని, వినపడని దివ్యాంగులకు రుణాలు మంజూరు చేసి వారికి ఆర్థిక పరంగా ఉపాధి కల్పించమని ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. అయితే ప్రకాశం జిల్లాలో ఈ క్రమంలో జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ అర్చన గారు నిబంధనలను ఉల్లంఘించి జిల్లా జాయింట్ కలెక్టర్ గారిని సైతం తప్పుదోవ పట్టించారో ఈ క్రింది విషయాలను చూస్తే అర్థమవుతుంది. గతంలో ఈ సమస్యను తమ దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేస్తే జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ అధికారి అవేమీ పాటించకుండా ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గారి దగ్గర నుండి ఎటువంటి ఉత్తర్వులు లేకపోయినా దివ్యాంగులను డబ్బులు కట్టమని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నారు.ఒంగోలు లోని విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ అధికారులు ఎన్. హెచ్. ఎఫ్. డి. సి. రుణాలలో దివ్యాంగ లబ్దిదారుడు తన వాటాగా చెల్లించిన సొమ్మును కూడా వడ్డీతో సహా వసూలు చేసుకుంటున్నారు.నెలకు ఒక్కొక్కరి నుంచి రూ.387/- లు చొప్పున 60 నెలలు పాటు రూ23,220/-లు అదనంగా సుమారు 50 మంది దివ్యాంగ లబ్దిదారుల నుండి %ఙు.వీ.×%. లు వసూలు చేస్తుండడం ఏమిటని ఇది దారుణమని రుణాలు పొందిన దివ్యాంగులు వాపోతున్నారు ప్రకాశం జిల్లా కలెక్టర్ గారు దీని మీద తగినచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాలోని పలువురు దివ్యాంగులకి 2023-2024 ఏడాదికి గాను 6శాతం వడ్డీతో 60 నెలలలో తిరిగి చెల్లించే విధంగా సుమారు 40 మందికిపైగా దాదాపు రూ.1కోటి రూపాయల మేర అర్హులైన దివ్యాంగులకు రుణాలను మంజూరు చేశారు. ఇందులో దివ్యాంగ లబ్దిదారుని యూనిట్ మేరకు రూ లక్ష నుంచి రూ.4లక్షలు దాకా రుణాన్ని మంజూరు చేశారు. నిబందనల మేరకు ఈ రుణములో జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ 90శాతం, రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ 5 శాతం దివ్యాంగ లబ్దిదారుడి వాటాగా మరో 5 శాతం నిధులు సమకూర్చాలి.ఉదాహరణకు సుమారు రూ.4లక్షలు లోను మంజూరయితే 5 శాతము అనగా రూ 20వేలు లబ్దిదారుడు తన వాటాగా చెల్లించాడు. విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ మరియు జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ కలిపి రూ.3,80,000 రుణమును మంజూరు చేశాయి. మొత్తము 4 లక్షల రూపాయల చెక్ ను జాయింట్ కలెక్టర్ గారు దివ్యాంగ లబ్దిదారునికి అందచేశారు. అయితే మొత్తము రూ. 4లక్షలను తిరిగి చెల్లించాలని ప్రొసీడింగ్స్ జారీ చేశారు. వాస్తవానికి లోను సొమ్ము రూ.3,80,000 లను మాత్రమే తిరిగి చెల్లించాలి. ఈ మొత్తానికి నెలకి ఈ.ఎం.ఐ. గా రూ.7,346/-లు మాత్రమే చెల్లించాలి.కానీ నెలకి రూ.7,733/-లు చొప్పున వసూలు చేస్తున్నారు. అంటే నెలకు రూ.387/- లు చొప్పున ఒక్కొక్కరి నుంచి 60 నెలలు పాటు రూ23,220/-లు అదనంగా వసూలు చేయడం దారుణమని దివ్యాంగులు వాపోతున్నారు. అదేవిదంగా దివ్యాంగులైన లబ్దిదారుల అందరినుంచి లక్షాలాది రూపాయలువసూలు చేస్తుండడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు చెల్లించమని జాయింట్ కలెక్టర్ గారి ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఇదెక్కడి న్యాయమని గత రెండు నెలల క్రితం పై విషయాలను తమ దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే డిప్యూటీ కలెక్టర్ గారితో విచారణకు ఆదేశించి ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండానే జిల్లా జాయింట్ కలెక్టర్ గారు గతంలో ఇచ్చిన ఉత్తర్వులను కూడా పక్కనపెట్టి గతవారం ప్రకాశం జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ జి. అర్చన గారు మరొక ఉత్తర్వులను జారీ చేయటం పలు అనుమానాలను, ఆందోళనను కలిగిస్తున్నాయి కనుక తమరు ఉన్నతాధికారుల ఆదేశాలను మరియు ప్రభుత్వ ఉత్తర్వులను అమలుపరిచే విధంగా రుణాలు పొందిన దివ్యాంగులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. ఈ విధమైన గందరగోళానికి తెరదీసిన జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ అధికారుల మీద శాఖా పరమైన చర్యలు తీసుకోవాలనీ పోరాటం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ విభిన్న ప్రతిభావంతుల హక్కుల సాధన ట్రస్ట్ చైర్మన్ సులోచన రాణి, ఎన్. వి. హెచ్. ఎస్. ఏస్. రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, బాణవత్ వెంకటేశ్వరరావు, ముల్లా మదార్ వలి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



నార్పల(జనం రిపోర్టర్ ):ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలలో భాగంగా పల్లెల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇల్లు స్థలం ఇవ్వాలని,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని తాసిల్దార్ అరుణ కుమార్ కి వినతి పత్రం ఇస్తూ సిపిఐ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది.నార్పల మండల కేంద్రంలో సర్వే నెంబర్ 11 లో అనర్హులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు తొలగించాలని, అక్కడ ఉన్నటువంటి ఖాళీ స్థలాలో చాలా వరకు అక్రమార్కులు కబ్జా చేసుకుని నిర్మాణాలు చేపడుతున్నారని, వెంటనే వారందరినీ తొలగించి అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర సహాయ కార్యదర్శి చాపల రామాంజి, రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజ్, సుధాకర, వ్యవసాయ కాలనీ సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, నారాయణప్ప సూరి, నారాయణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు

# తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామీణ వైద్యునికి తోటి మిత్రులు చేయూత

## -అనారోగ్యం పాలవడంతో తీవ్ర ఆర్థిక పరిస్థితులు
## -కాలేయ మార్పిడి ఒక్కటే శరణ్యం అంటున్న వైద్యులు
## -దిక్కుతోచని స్థితిలో కుటుంబం



ఎటపాక (జనం రిపోర్టర్ ): అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కాచవరం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు( ఆర్ఎంపి ) తాత బాలయోగి (54) తీవ్రమైన కాలేయ వ్యాధి(లివర్ సిర్రోసిస్)తో బాధపడుతున్నాడు.ఈ విషయాన్ని తెలుసుకున్న తోటి గ్రామీణ వైద్యులు బాలయోగి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి మనో ధైర్యం కలిపించి చింతూరు డివిజన్ ముంపు మండలాల గ్రామీణ వైద్యుల సహాయక సంఘం తరుపున 25,500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాలయోగి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ఎస్.కె అనీఫ్ మరియు కూనవరం మండల అధ్యక్షులు, అయినబోయిన సురేష్ మాట్లాడుతూ..తోటి సీనియర్ గ్రామీణ వైద్య మిత్రుడు తాత బాలయోగి లివర్ సిర్రోసిస్ వ్యాధితో అనారోగ్యానికి గురికావడం చాలా బాధాకరమని వారు త్వరగా కోలుకోవాలని,సాటి మిత్రుడు ఆపదలో ఉన్నాడని తెలుసుకొని తోటి మిత్రులకు బాలయోగి ఆరోగ్య పరిస్థితులను వివరించామని దానికి స్పందించిన గ్రామీణ వైద్య మిత్రులు మానవత దృక్పథంతో తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం బాలయోగి భార్య లక్ష్మీకాంతం కన్నీరు మున్నీరుగా విలపిస్తు తన భర్త ఆరోగ్య పరిస్థితులను వివరిస్తూ..కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు మంచం పాలవడంతో ఉన్న డబ్బులు వైద్యానికి ఖర్చు పెట్టడంతో అంతంత మాత్రంగా బతుకుతున్న మా కుటుంబం నేడు దిక్కులేని స్థితిలో ఉన్నామని భద్రాచలం మొదలుకొని ఖమ్మం,విజయవాడ, హైదరాబాద్ ట్రీట్మెంట్ కోసం తీసుకొని వెళ్లి హాస్పిటల్లో చూపించామని అన్ని పరీక్షలు చేసి మందులతో నయం కాదని కాలేయ మార్పిడి ఒకటే మార్గమని డాక్టర్లు తేల్చి చెప్పారని ప్రస్తుతం ఇంటి వద్దనే మందులు వాడుతున్నామని ఆవేదన వ్యక్తపరిచారు.ఈ విపత్కర సమయంలో తోటి గ్రామీణ వైద్యులు చేసిన ఆర్థిక సహాయం వెలకట్టలేనిదని వారికి జీవితాంతం రుణపడి ఉంటామని ఈ రోజుల్లో ఆపదలో ఉన్న తోటి మిత్రుని ఆదుకోవాలని ఆలోచన రావటమే ఓ గొప్పతనమని సహృదయంతో మానవత్వాన్ని చాటిచెబుతూ తమకు ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రతి గ్రామీణ వైద్యునికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సహృదయంతో దాతలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూనవరం బ్రాంచ్ అకౌంట్ నెంబర్ 31522 778668, ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్బిఐ 0008795 కు విరాళాలు ఇవ్వాల్సిందిగా అర్థించారు.ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ గ్రామీణ వైద్యులు తిరుపాల్,అనీఫ్, సురేష్,ఆర్.రమేష్ ,సైదా రెడ్డి,రఘు,కిరణ్,అశోక్, సాగర్,వెంకన్న ,నరసింహారావు,ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

## విజయవంతంగా ముగిసిన వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్
## విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్స్, బహుమతులు అందచేసి అభినందించిన బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి
## అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు ... ఇదే స్ఫూర్తిని విధి నిర్వహణలో సైతం కొనసాగించాలి: జిల్లా ఎస్పీ
## క్రికెట్, వాలీబాల్ విభాగంలో స్వయంగా పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచిన జిల్లా ఎస్పీ
## పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన డిస్ట్రిక్ట్ ఆర్మ్ రిజర్వ్ జట్టు.



– బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు ... ఇదే స్ఫూర్తిని విధి నిర్వహణలో సైతం కొనసాగించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ అన్నారు. జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఫిబ్రవరి 2న ఆదివారం రాత్రి జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మూడు రోజులుగా నిర్వహించిన పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఆదివారం సాయంత్రంతో ముగిశాయి. క్రీడా పోటీలలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వహించిన అన్ని క్రీడా పోటీలు కూడా అత్యంత ఉత్కంఠ భరితంగా సాగాయి. అనంతరం మూడు పోలీస్ సబ్ డివిజన్లు, హోం గార్డ్స్ విభాగం మరియు డిస్ట్రిక్ట్ ఆర్మ్ రిజర్వ్ నుండి పాల్గొన్న పోలీసు క్రీడాకారులు ముగింపు మార్చ్ చేసి జిల్లా ఎస్పీకి గౌరవ వందనం చేసారు. స్పోర్ట్స్ మీట్ లో విజేతలుగా నిలిచిన జట్టులకు, వ్యక్తిగత విజేతలను జిల్లా ఎస్పీ ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్స్ మరియు బహుమతులు అందచేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యానువల్ స్పోర్ట్స్ మీట్ కి నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. పోలీస్ అంటేనే నిరంతరాయంగా విధులు, ప్రముఖుల రాకపోకలు, ముఖ్యమైన సమావేశాలు, ర్యాలీలు , బందోబస్తు, ఇతరత్రా డ్యూటీలతో క్షణం తీరిక లేకుండా ఉంటారన్నారు. ఆ సమయంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ లోపిస్తుందనీ, ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం వల్ల పని ఒత్తిడితో నలిగిపోతున్న పోలీసు అధికారులకు సిబ్బందికి కాస్తంత ఊరట లభిస్తుందన్నారు. మరీ ముఖ్యంగా విధులతో పాటు నిరంతరాయంగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ, వ్యాయామం మంచి ఆహారపు అలవాట్లు పాటిస్తూ, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నారు. మంచి ఆరోగ్యంగా ఉంటేనే, విధులను సమర్థవంతంగా నిర్వహించగలమని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేతలే. జయాప జయాల గూర్చి చింతించకుండా, వాటిని సంతోషంగా స్వీకరించాలనీ సూచించారు. ఈ పోటీల్లో విజేతలైన వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్ ను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన అధికారులకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ మెమెంటోలను అందజేసి అభినందించారు.ఈ స్పోర్ట్స్ మీట్ లో ఓవర్ ఆల్ విజేతగా డిస్ట్రిక్ట్ ఆర్మ్ రిజర్వ్ జట్టు నిలిచింది. పురుషుల విభాగంలో ఓవర్ ఆల్ విజేతగా %ూత్రాజ%-2236 జీ. కృష్ణ నిలిచారు. మహిళల విభాగంలో ఓవర్ ఆల్ విజేతగా -179 జీ. సునీత నిలిచారు. వాలీ బాల్ విజేతగా డిస్ట్రిక్ట్ ఆర్మ్ రిజర్వ్, రన్నర్ అప్ చీరాల సబ్ డివిజన్ జట్టు నిలిచాయి. కబడ్డీ విజేతగా బాపట్ల డివిజన్, రన్నర్ అప్ చీరాల సబ్ డివిజన్ జట్టు నిలిచాయి. టగ్ ఆఫ్ వార్ విజేతగా చీరాల సబ్ డివిజన్ రన్నర్ అప్ డిస్ట్రిక్ట్ ఆర్మ్ రిజర్వ్ జట్టులు నిలిచాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విటలేశ్వర్, చీరాల, బాపట్ల, రేపల్లె డిఎస్పీ మోయిన్, రామాంజనేయులు, శ్రీనివాసరావులు, సిసిఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, ఏ.ఆర్ డీఎస్పీ విజయ సారథి, ట్రైనీ డిఎస్పీ అభిషేక్, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఎస్ శివశంకర్ గారి మృతి దేహానికి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నివాళులర్పించారు

పెదకాకాని(జనం రిపోర్టర్ ):సూర్య జర్నలిస్ట్ ఎస్ శివశంకర్ గారి మృత దేహాన్ని కి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ వద్ద నివాళులు అర్పించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రంగనాయకులు గారు,అనంతరం శివశంకర్ కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారికీ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన గుంటూరు జిల్లా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాలంపాటి శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడపాటి సుబ్బారావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు వాసి మళ్ల రాజేష్, కార్యదర్శి లాల్ అహ్మద్, కోశాధికారి వేరువ శివశంకర్, ఉపాధ్యక్షులు శివయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబశివరావు, కమిటీ సభ్యులు లక్ష్మణ్, బత్తుల మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ప్రాంతంలో అతిపెద్ద దాసాఆంజనేయ విగ్రహ నిర్మాణం పనులను శంకుస్థాపన చేసి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....

రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 03. దేశంలోనే అతిపెద్ద దాసాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపనరాముడు నడిచిన నేలగా గుర్తింపు పొందిన రామగుండం ప్రాంతంలో

దేశంలోనే అతిపెద్ద దాసాంజనేయ విగ్రహ నిర్మాణానికి, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ దంపతులు శంకుస్థాపన చేశారు.వసంత పంచమి సందర్భంగా 108 అడుగుల దాసాంజనేయ స్వామి విగ్రహాన్ని ఎనిమిది కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్నారు.రామగుండం ప్రాంతంలో ఇప్పటికే రాముని గుండాల పేరిట

ఆధ్యాత్మిక కేంద్రం ఉండగా, ఇటీవల 1800 సంవత్సరాల క్రితం నాటి పురాతన ఆంజనేయస్వామి విగ్రహం బయల్పడింది.ఈ క్రమంలో అవిగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ ప్రాంతంలో 108 అడుగుల దాసాంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్మించటతో పాటు, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి చూపిస్తాం అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో బిజేపైఎం ఫిర్యాదు

ఆత్మకూరు వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేయడంపై బీజేపైఎం నాయకులు సోమవారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ చర్యను భారతీయ జనతా యువమోర్చా తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్యగా ఉన్నది అదేవిధంగా దేశ ప్రధాని అవమానించే విధంగా ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కాంగ్రెస్ నాయకుల పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని బీజేపైఎం ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై నరేందర్ కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ , బీజేపైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, బీజేపైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లీ రాజశేఖర్ యాదవ్, బీజవరం రూలర్ అధ్యక్షులు అశోక్ నంద,, భూత అధ్యక్షులు రవి, సోషల్ మీడియా కన్వీనర్ శివ, నవీన్ , రాజు అజయ్ తదితరులు ఉన్నారు

## పైసా వసూల్... లంచాల మత్తులో నిద్రిస్తున్న పెదనందిపాడు పోలీస్ స్టేషన్...

### పైసలు ఇస్తే కేసులు తార్ మార్.

గుంటూరు (జనం రిపోర్టర్ ): పెదనందిపాడు మండల పోలీస్ స్టేషన్ పూర్తిగా కొన్ని సంవత్సరముల నుంచి అవినీతి కంపు కొడుతుంది. బాధితులకు న్యాయం చేయకపోవడమే కాకుండా వారిని డబ్బులు డిమాండ్ చేయడమే కాకుండా జలగల పీడించి తిరిగి బాధితులపైనే అక్రమ కేసులు బనాయించడం గమనార్హం. పెదనందిపాడు మండలంలోని ఒక గ్రామంలో రెండు చిల్లర దుకాణాల మధ్య జరిగిన సంఘటనలలో పోలీసులు ఒక వర్గం వారికి సపోర్టుగా ఉంటూ ఇంకొక వర్గం వారిపై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా వారిని దురుద్దేశంతో డబ్బులు కోసం ఇబ్బంది పెడుతున్నారు.ఆ గ్రామం లో ఒక నిరుపేద మహిళ కృష్ణ కుమారి అనే ఒంటరి మహిళ ఒక చిల్లర కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు.వారి చిల్లర కొట్టుకు ఎదురుగా ఇంకొక ముస్లిం మతానికి చెందిన మహిళ కూడా చిల్లర దుకాణం నడుపుతున్నారు.ముస్లిం మహిళ మద్యం, గుట్కా, పాన్ పరాగ్ మరియు ఇతర నిషేధిత వస్తువులు అమ్మడం తో పాటు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడటంతో కాకుండా అక్కడే మద్యం తాగడానికి ఆమె అనుమతి ఇస్తుండటం తో అక్కడే కొంత మంది మద్యం తాగుతుండటం తో అక్కడ నివసిస్తున్న మహిళలకు కొన్ని ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. అక్కడ నివసిస్తున్న కృష్ణకుమారి అనే మహిళ ఇక్కడ మేము ఒంటరిగా ఆడవాళ్ళము ఉంటున్నాము మీరు ఇంత పబ్లిక్ గా ఇలా ప్రవరిస్తుండటం తో మేము ఇబ్బందులకు గురి అవుతున్నాము అని మద్యం అమ్ముతున్న ముస్లిం మహిళను ప్రశ్నించగా ఆ ముస్లిం మహిళ మరియు వారి కుటుంబ సభ్యులు మొత్తం 6 గురు కలిసి కృష్ణకుమారి అనే మహిళ చిల్లర కొట్టు, వారి ఇంటి పై, వారిపై దాడి చేసి గాయపరిస్తే ఆమే పెదనందిపాడు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. అప్పుడు పోలీస్ వారు చేయడం జరిగింది. నెంబర్ 120/2023 గా నమోదు చేయడం జరిగింది. అప్పటి ఎస్ఐ కూడా ముస్లిం కావడం దాడి చేసిన వ్యక్తులు ముస్లిం కావడం వలన సదరు ఎస్ఐ సారు దాడి చేసిన వారికి సపోర్ట్ గా ఉండి, ఆ సమయం లో ఎస్ఐ కి అన్ని దగ్గర ఉండి చూసుకునే సదరు కానిస్టేబుల్ ముస్లిం వర్గానికి చెందిన వ్యక్తి దాడి చేసిన వారికి పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తూ బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు.తరువాత ఏడు నెలలు దాటి న తరువాత మరల ఇలాంటి సంఘటన జరిగితే కృష్ణకుమారి అనే మహిళ మరల రెండవ సారి కంప్లైంట్ ఇస్తే ఆ కంప్లైంట్ ను చాలా రోజులు తరువాత అనగా నెంబర్ 100/2024 గా రిజిస్టర్ చేయడం జరిగింది. ఐన సరే వారు దాడులకు ప్రయత్నం చేయడమే కాకుండా ఇబ్బందులకు గురి చేస్తుండటం తో స్థానిక పోలీస్ వారికి కంప్లైంట్ ఇస్తుండటం తో ప్రసుత పోలీస్ వారు కంప్లైంట్ ను తీసుకోకుండా దాడి చేసిన వారికి పూర్తిగా సహకరిస్తున్నారని బాధిత మహిళ వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న మండల పోలీస్ అధికారి మరియు ఒక కానిస్టేబుల్ కు దాడి చేసిన వారి నుండి ముడుపులు అందుతున్నాయని ఆ క్రమం లో ఈ రెండు కేసు ల నుండి దాడి చేసిన వారిని తప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. ఎఫ్ఐఆర్ లో పేర్లు నమోదు అయిన కొంతమందిపై బైండోవర్ కేసు కూడా నమోదు చేయకపోవడం గమనార్హం. విచారణ నిమిత్తం స్టేషన్ నుంచి ఆ గ్రామానికి వెళుతున్న నేపథ్యంలో సదరు కానిస్టేబుల్ దాడి చేసిన వారికి ముందుగానే ఇన్ఫర్మేషన్ ఇవ్వటం, ఇన్విస్టిగేషన్లో భాగంగా ముందుగానే అక్కడ కొంతమందిని వారికి సపోర్ట్ గా ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు. సదరు బాధిత మహిళ కృష్ణకుమారి అనే బాధిత మహిళ దాడి చేసిన వారి నుండి ఇప్పటివరకు ఇంకా ఇబ్బందులు పడుకుండటంతో ప్రతిరోజు గొడవ జరుగుతూ ఉండటంతో పోలీసు వారికి కంప్లైంట్ ఇచ్చిన సదరు స్థానిక పోలీసు వారు పట్టించుకోకపోవడంతో గుంటూరు జిల్లా ఎస్పీ, గుంటూరు రేంజ్ డీఐజీ గారికి ఈరోజు లిఖితపూర్వక కంప్లైంట్ ఇవ్వడం జరిగినది. ప్రసుత మండల పోలీస్ అధికారి లంచాలు తీసుకోని ఈ కేసులను నీరుకార్చడని ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.ఆమెకు గాని ఆమె చిల్లర కొట్టు కు గాని, ఆమె ఇంటికి గాని ఆస్థి నష్టం, ప్రాణ నష్టం జరిగిన ఈ కేసులలో ఉన్న వ్యక్తులదే బాధ్యత అని ఈ రెండు సంవత్సరముల కాల వ్యవధిలో ఇద్దరు ఎస్ఐలు, ఇద్దరు సిఐలు, ఇద్దరు డిఎస్పీలు మారినా కూడా ఈ కేసులు పూర్తికాలేదు. ఈ కేసుల గురించి ఈ కేసులలో ఉన్న వ్యక్తులు పైన, ఈ కేసులను నీరుగార్చడానికి ప్రయత్నం చేస్తున్న దాడి చేసిన వ్యక్తులకు సహకరిస్తున్న పోలీసులు పైన పూర్తి విచారణ జరిపి తగు న్యాయం చేయగలరని ఈరోజు గుంటూరు జిల్లా ఎస్పీ గారికి, గుంటూరు రేంజ్ ఐజి గారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగినదని ఆమె పేర్కొన్నారు.

## సుఫారీ హత్య కేసును చేదించిన నందిగామ పోలీసులు.



ఎన్టీఆర్ జిల్లా, (జనం రిపోర్టర్ ): సుఫారి హత్య కేసును చేదించిన పోలీసులు,నలుగురు వ్యక్తులను అరెస్టు ,నాలుగు కోడి కత్తులను ఒక బైకును 2000 నగదును స్వాధీనం చేసుకున్నారు.ముద్దాయిలను ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో మీడియా ముందు ప్రవేశపెట్టారు.ఐతవరం గ్రామానికి చెందిన కోలా నరసింహారావు తన కుమార్తె 14 నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నట్లు అయితే,ఈ ప్రేమ వివాహానికి సహకరించిన మువ్వా గోపిని హత్య చేయాలని ప్రణాళికతో అతనిపై కక్ష పెంచుకొని హైదరాబాద్ కొత్తపేటలో ఉండే పాలంపల్లి విజయకుమార్ కి లక్ష రూపాయిలు సుఫారీ ఇచ్చి ఒప్పందం కుదుర్చుకున్నట్లు,సంక్రాంతి పండుగ సమయంలో మిగిలిన ఇద్దరు ముద్దాయిలతో కలిసి మొత్తం నలుగురు నందిగామ మండలం ఐతవరం వెళ్లి మువ్వా గోపి ఇంటి వద్ద మూడు రోజులు రెక్కీ నిర్వహించినట్లు.అది కుదరకపోవడంతో మళ్ళీ

## ఖని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో వసంత పంచమి ఉత్సవాలు...

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్వదేశీ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్...

రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 03. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఐబీ కాలనీ లో ని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి నాగదేవత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించబడి పూజలందుకుంటున్న పెద్దమ్మతల్లి దేవాలయంలో సోమవారం వసంత పంచమి, దేవాలయ 5వ. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారికి అభిషేకం, కుంకుమ పూజ, లక్ష్మి పూజ, ప్రత్యేక హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు సబ్బు మల్లయ్య ముదిరాజ్ మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతంలో కులమతాలతో సంబంధం లేకుండా జగన్మాత శ్రీ పెద్దమ్మ తల్లిని పూజించి కోరిన కోరికలు తీర్చుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాను పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా

అధ్యక్షులు శీలం శ్రీనివాస్ ముదిరాజ్, ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు బర్ల మల్లయ్య,ఈర్ల రాజయ్య,బొల్లావేనా సాంబయ్య, జోడు కిష్టయ్య, అనవేణి నర్సయ్య, పిట్టల ఇస్తరి, బండి రాజేష్, రావుల స్వరాజ్, పిట్టల శంకరయ్య, జంగపెల్లి లక్ష్మయ్య, మేడి జంపన్న, పానగాని కిరణ్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రతిభ వున్నక్రీడాకారులను ప్రోత్సహిస్తాము వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ (జనం రిపోర్టర్ ):క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ క్రీడాకారులకు సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ముగిసిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ మీట్‌లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన అభినందన సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరయి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ వ్యక్తిగతంగా కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ పూర్తి స్థాయిలో క్రీడలకు సమయాన్ని కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహాయ సహకారాలను అందజేయడం జరుగుతుందని ముఖ్యంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని, రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కబరుస్తారని సిపి ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, ఏసిపిలు నాగయ్య, పార్థసారధి, సురేంద్ర, మధుసూధన్, అనంతయ్య, ఆర్. చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో పతకాలు సాధించిన పోలీస్ అధికారులకు సన్మానించిన వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):జనవరి 28 నుండి ఫిబ్రవరి 01 వరకు కరీంనగర్ లో జరిగిన 3వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ లో జిల్లా పోలీస్ అధికారులు 7 పతకాలు సాధించడం జరిగింది. ఈ అధికారులను జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఈరోజు జిల్లా పోలీస్ కార్యలయంలో అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా నుండి 7 పతకాలు సాధించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ముందు ముందు వచ్చే పోటీలలో వికారాబాద్ జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున మరిన్ని పతకాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని, విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్నా ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ గేమ్స్ స్పోర్ట్స్ లలో నిత్యం పాల్గొనేటట్లు అలవాటు చేసుకోవాలని సూచించారు. గేమ్స్ %డ% స్పోర్ట్స్ వలన పోలీసులకు మోటివేషన్ తో పాటు, నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుంది అని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో ముఖ్యమని అన్నారు. కాగా, అబ్దుల్ మన్సూర్ కనోయింగ్ లో వెండి పతకం, కె.స్వాతి హైజంప్ లో వెండి పతకం, టి.ప్రకాష్ బాక్సింగ్ లో కాంస్య పతకం, ఏ.శివ దర్శన్ హైజంప్ లో కాంస్య పతకం, ఎన్.శ్రీను, జి.శ్రీనివాస్ లు ట్రైక్యాండో లో కాంస్య పతకం, రవీందర్ స్విమ్మింగ్ లో కాంస్య పతకం సాధించడం జరిగింది. జిల్లా అధికారులు 2 వెండి, 5 కాంస్య పతకాలతో మొత్తం 7 పతకాలు సాధించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఏఆర్ డిఎస్పి వీరేశ్, ఆర్ఐ లు అంజాత్ పాషా, దేవిడ్, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, పతకాలు సాధించిన పోలీస్ అధికారులు ఏ.శివ దర్శన్, అబ్దుల్ మన్సూర్, స్వాతి, ప్రకాష్, ఎన్.శ్రీను, రవీందర్, జి.శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు కాలిపోయిన కుటుంబాలకు చేయూతనిచ్చిన ఎటపాక మండల వైఎస్సార్ సీపీ నాయకులు

ఎటపాక (జనం రిపోర్టర్ ): అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం, నల్లకుంట పంచాయతీలోఊయిక ఇరమయ్య, తెల్లం రాములమ్మ లు నివాసం ఉంటున్న ఇల్లు నిన్న సాయంత్రం పూర్తిగా అగ్నికి ఆహుతి అవ్వడం జరిగింది. కళ్ళ ముందు ఇల్లు కాలిపోవడంతో చేసేదేమీ లేక నిరాశ్రయులై కట్టుబట్టలతో బయటకు రావడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు స్పందించి గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు మరియు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లి వారి

యొక్క సహాయ సహకారాలతో, ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నేతృత్వంలో ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబాలకు బియ్యం,, నిత్యవసర సరుకులు, మరియు నగదును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకట రామారావు ( పెద్దోడు), రాష్ట్ర కార్యదర్శి, కురినాల వెంకటేశ్వర్లు ( బుజ్జి) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల ఉపసర్పంచ్ తోట శశి కుమార్, మండల యువజన నాయకుడు ముత్తిపోయిన రాము, శీలం నాగేశ్వరావు ధార రవి కోడూరి నవీన్ ధారా రమేష్,కురసం రాజశేఖర్ తెల్లం నారాయణ, సర్పంచ్ తెల్లం రావులమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బైకుపై వెళుతుండగా అడవి పందిఢీకొని గన్ మెన్ శ్రీనివాస్ మృతి..!!

### గన్మెన్ నాతో సహితంగా ఉండేవారుఎమ్మెల్యే కాలే యాదయ్య..!!

### గన్ మెన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, 50,000 ఆర్థిక సహాయం అందించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి: శంకరపల్లి (జనం రిపోర్టర్ ):శంకర్ పల్లి మండలం బల్మాపూర్ కు చెందిన ముత్తంగి శ్రీనివాస్ (28) వికారాబాద్ ఏఆర్ కానిస్టేబుల్ ప్రస్తుతం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య గన్ మెన్ గా పనిచేస్తున్నారు. కొండకల్ గ్రామం నుండి వెలిమెల వరకు తన బైక్ పై వెళుతుండగా, వెలిమెల తండా గ్రామం శివారు వద్దకు చేరుకోగానే, అకస్మాత్తుగా ఒక అడవి పంది రోడ్డుకు అడ్డంగా వచ్చింది. ఒక్కసారిగా శ్రీనివాస్ రోడ్డు పక్కన పడి

గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు,ఈ..విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పటాన్చెరు గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి కి చేరుకున్నారు, మీడియా సమావేశంలో మాట్లాడుతూ గన్ మెన్ నాతో సహితంగా ఉండేవాడునా దగ్గర గత నాలుగు సంవత్సరాలు నుంచి నా దగ్గర గన్ మెన్ పని చేస్తున్నాడు.. సమయపాలనకు వచ్చి అందరితో సన్నిహితంగా ఉంటూ తన డ్యూటీ తాను చేసుకునేవాడు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే...

## విహంగ పరిరక్షణలో ధూళిపూడి శ్రీ తాళమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం

రేపల్లె (జనం రిపోర్టర్ ):నగరం మండలం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ సిసి

కెమెరాల పరిరక్షణలో భద్రతా వలయంలో శ్రీ తాళమ్మ తల్లి వీరమ్మ పేరంటాల తిరునాళ్ల మహోత్సవం వేడుకలు జరుగుతాయని నగరం ఎస్సై బండ్ల భార్గవ్ అన్నారు సోమవారం ఈనెల 10 11 వ తారీకు తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా ధూళిపూడి లోని ఆలయాన్ని ఆయన సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎటువంటి భద్రత చర్యలు తీసుకోవాలి వంటి అంశాలను ఆలయ ఈవో లక్ష్మీప్రసన్నతో కలిసి చర్చించారు అనంతరం తిరుణాల ఏర్పాటు మరియు సిడి మానోత్సవం జంగుబిల్లి ఆవు ఊరేగింపు వంటి కార్యక్రమాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు తిర్నాలకు విచ్చేసిన భక్తుల వాహనాల పార్కింగ్ వంటి అంశాలపై గ్రామ పెద్దలతో కూడా చర్చించారు అనంతరం తిరుణాల మహోత్సవానికి డ్రోన్ కెమెరాను సైతం వినియోగిస్తామని శాంతిభద్రకు ఎటువంటి విగాథం కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో తిరునాళ్ల మహోత్సవం జరుగుతుందని గ్రామస్తులకి ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నగరం పోలీస్ సిబ్బంది ఆలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...

## శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):సోమవారం ప్రజావాణిలో భాగంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... కారుణ్య నియామకాల్లో భాగంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న టైపిస్టు,

జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల భర్తీకి సంబందించి వివరాలను రోస్టర్ పాయింట్ వారీగా ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

### ప్రజావాణిలో 106దరఖాస్తులు వచ్చాయి....

ప్రజావాణిలో కారుణ్య నియామకాలు, ఆపద్బంధువు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్, రైతు భరోసా, రుణ మాఫీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు, వ్యవసాయ , పశు సంవర్ధక శాఖ లకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని కలెక్టర్ అధికారుల సూచించారు.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డిఓ వాసు చంద్ర లు ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.

## బెల్ట్ షాపులు,గుడుంబా నిర్మూలన కోసం చర్యలు చేపట్టాలి

వరంగల్ (జనం రిపోర్టర్ ):ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వరంగల్ వారికి వినతి పత్రం ద్వారా అక్రమంగా నడుపుతున్న గుడుంబా నాటు సారా మరియు బెల్ట్ షాపులను నడుపుతున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ద్వారా అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర మరియు అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ ఈరోజు వరంగల్ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సంయుక్తంగా కలిసి వినతి పత్రం ద్వారా ఇవ్వడం జరిగినది వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్లో ఆరు మండలాల్లో నల్లబెల్లి దుగ్గొండి నర్సంపేట చెన్నారావుపేట నెక్కొండ ఖానాపూర్ మండలాలలో చాలా కాలం నుండి అక్రమంగా నడుపుతున్న గుడుంబా నాటు సారా బెల్ట్ షాప్ లో యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ షాపులను రద్దు పరచాలని ఈ మండలాల్లో రోజురోజుకు నాటు సారా గుడుంబా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుపుతున్నారు మరియు అక్రమంగా గుడుంబా నాటు సారా తయారు చేస్తూ ఏరులై పారుతుంది యువత మద్యానికి బానిసలై వారి జీవితాలు వారి నాశనం చేసుకుంటున్నారు దీంతో తల్లిదండ్రులు కూలినాలు చేసుకొని జీవించే ప్రజల మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు ఆర్థికంగా నష్టపోతున్నారు ముఖ్యంగా అంతేకాక మద్యానికి బానిసై వారు మత్తులో మహిళలపై లాంగిక వేధింపులు అత్యాచారాలు హత్యలు కుటుంబ కలహాలు మరియు యువత మత్తులో చిత్తయి వృద్ధులైన మహిళలపై లైంగిక దాడులు వేధింపులు, మహిళలపై అత్యాచారాలు హత్యలు కుటుంబ కలహాలు మరియు యువత మత్తులో చిత్తయి మైనర్ బాలికలపై అత్యాచారాలు చైన్ స్నాకింగ్ కు పాల్పడుతున్నారు ముఖ్యంగా సమాజానికి పట్టుకొమ్మలైన యువత పూర్తిగా చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారు వీరి ఆగడాలను అరికట్టుటకు పలుమార్లు ఎక్సైజ్ శాఖ పోలీసులకు పోలీస్ అధికారులకు విజ్ఞప్తులు చెప్పినప్పటికీ బెల్ట్ షాపులు గుడం నాటు సార యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల 24 గంటలు బెల్ట్ షాపులు నడుపుతున్నారు వరంగల్ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ ఆఫ్ వరంగల్ గారికి వినతి పత్రం ద్వారా సమసభాజాన్ని దృష్టిలో ఉంచుకొని కుటుంబాలకు మహిళలపై అత్యాచారాలకు మైనర్ బాలికలపై అత్యాచారాలను మేళ వృద్ధులపై అత్యాచారాలు మహిళలపై దాడులు అత్యాచారాలు చైన్ స్నోకింగ్ కారణమైన బెల్ట్ షాపు యజమానులపై మరియు గుడుంబా నాటసార అమ్మే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని ప్రజలు యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా కాపాడాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర మరియు అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఎస్ ఎన్ సి యు, ఎంహెచ్ఎన్ మరియు ఎన్ సి డి స్కీముల నందు ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజినల్ మెరిట్ జాబితాకు 4వ తేదీ నుండి 7వ వరకు దరఖాస్తు చేసుకోగలరు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):జిల్లా కలెక్టర్ వికారాబాద్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఎస్ ఎన్ సి యు , ఎంహెచ్ఎన్ ఎన్ సి డి స్కీముల నందు ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజినల్ మెరిట్ జాబితా జిల్లా అధికారిక వెబ్సైట్ వికారాబాద్ తెలంగాణ నందు పొందుపరచబడినది మరియు అభ్యర్థులకు తెలియజేయునది ఏమనగా లిస్టులో రిమార్క్ నందు సూచించిన అభ్యంతరాలను సరి చేసుకొనుటకు తేదీ 04.02.2025 నుండి 07.02.2025 వరకు అన్ని పని దినములలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అప్లికేషన్ కు జత చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయములోని రెండు అంతస్తులోని – 17 నందు గల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించగలరు. గడువు ముగిసిన తర్వాత ఎలాంటి అభ్యర్థనలు స్వీకరించడం అనుమతించబడవు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి : తెలిపారు..!!

## విజ్ఞాన్స్ వర్సిటీ సీఈవోగా డాక్టర్ కూరపాటి మేఘన బాధ్యతలు స్వీకరణ

పొన్నూరు (జనం రిపోర్టర్ ):చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవో ( చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)గా డాక్టర్ కూరపాటి మేఘన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ డాక్టర్ కూరపాటి మేఘన గడిచిన 10 సంవత్సరాల నుంచి కంటి స్పెషలిస్ట్ డాక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ మంచి పేరు సాధించుకున్నారని తెలియజేసారు. ఇక నుంచి విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవోగా తన బాధ్యతలను చక్కగా నిర్వహించి యూనివర్సిటీను మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి మేఘన మాట్లాడుతూ సీఈవోగా బాధ్యతలు స్వీకరించడం ద్వారా తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. యూనివర్సిటీలోని అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని సమర్థవంతంగా పనిచేయడానికి కృషి చేస్తానన్నారు. యూనివర్సిటీ నియమ నిబంధనలు, నైతిక విలువలు పాటిస్తూ వర్సిటీను మరింత ఉన్నత స్థానాలకు తీసుకువెళ్తానన్నారు. యూనివర్సిటీను జాతీయ %-% అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తానన్నారు. విద్యార్థుల కోసం నూతన పథకాలు రూపొందించడం, సౌకర్యాలను మెరుగుపరచడానికి మరింత కృషి చేస్తానన్నారు. అనంతరం విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బందితో సమావేశమయ్యారు.

## తెలంగాణ మార్క్ఫ్ డ్ ఆధ్వర్యంలో ఐదు కందుల కొనుగోళ్లు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): వికారాబాద్ జిల్లా పరిధిలోని పిఏసిఎస్ కేంద్రాలలో ప్రతిరోజు కందుల రాజు దగ్గరకు వెళ్లి రైతులకు ఎం ఎస్ పి రేటు 7550 రూపాయలకు అమ్ముకోనగలరని అధికారి తహిమీనా అధికారులకు తెలిపారు.తేదీ:20-12-2024 నాడు ఓపెన్ చేయబడ్డాయి. అవి 1). పిఏసిఎస్ కొడంగల్ 2). పిఏసిఎస్ మర్పల్లి 3). డీసీఎంఎస్ తాండూర్ 4). డీసీఎంఎస్ . వికారాబాద్ 5). డి సి ఎం ఎస్ పరిగి పై కొనుగోలు కేంద్రాలలో ప్రతిరోజు సొసైటీ సెంటర్ ఇంచార్జ్ మరియు స్టాప్ ప్రతి కందుల రాసి దగ్గరకు వెళ్లి రైతులకు ఎం ఎస్ పి రేటు 7550/- రూపాయలకు అమ్ము కోగలరని అవగాహన కల్పిస్తూ దళారుల చేతుల్లో మోసపోకుండా మా సెంటర్ వద్దకు వచ్చి ఎం ఎస్ పి ధరకు అమ్ముకొని లబ్ధి పొందాలని రైతులకు విజ్ఞప్తి చేసుకోవడం జరిగింది ఏదైనా సందేహాలు ఉంటే ఈ నెంబర్ 7288879812 కి సంప్రదించగలరని మార్క్ఫ్ డ్ అధికారి తహీమీన విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి కృషితోనే ఏపీకి బడ్జెట్ కేటాయింపులు:- కందుల వేణు వర్ధన్ .



పొన్నూరు (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితోనే కేంద్ర బడ్జెట్ లో ఏపీకి కేటాయించారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు సోమవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమైన రాజధాని అత్యధిక ప్రాధాన్యత ఉన్న పోలవరం ప్రాజెక్టు కీలకమైన విశాఖ ఉక్కు వంటి వాటికి నిధులు గతంలో ఏన్నాడు లేని విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. రాజధాని నిర్మాణ పనులకూరు 15 వేల కోట్ల ఇవ్వటంతో పాటు రానున్న కాలంలో మరింత సాయం ఇస్తామని ప్రకటించడం విశేషమన్నారు విశాఖ ఉక్కు 3,295 కోట్లు ఇవ్వటం పాటు దానిలో 11,921 కోట్లు ప్యాకేజీలో భాగంగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు. రాష్ట్రానికి ఊపిరిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు 5,936 కోట్లు ఇచ్చారని తెలిపారు. గత బడ్జెట్ కంటే అధికంగా నిధులు మంజూరు చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు తెలియజేశారు .కూటమి ప్రభుత్వం పై ప్రజలు పెట్టుకున్న నమ్మకం ఒమ్ముకాకుండా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని కందుల వేణు వర్ధన్ తెలిపారు.

## దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలుపరచటంలో అధికారుల అలసత్వం

### దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలుపరచకపోతే రాబోయే రోజులలో పెద్ద ఉద్యమం చేస్తాం నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషాలి

వేటపాలెం(జనం రిపోర్టర్ ): దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలుపరచటంలో అధికారుల అలసత్వం వహిస్తున్నారని ప్రభుత్వ కార్యాలయాలలో దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని చట్టం చెబుతున్న ప్రభుత్వ అధికారులు అమలు పరచడం లేదు అన్ని తెలిపారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలలో దివ్యాంగుల హక్కుల చట్టం రక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి శాఖలో ఒక అధికారిని దీనిలో సభ్యులుగా చేర్చి కమిటీ చైర్మన్ గా జిల్లా కలెక్టర్ కన్వీనర్ గా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నియమించటం జరిగింది. ఇప్పటికైనా ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలుపరచకపోతే రాబోయే రోజులలో పెద్ద ఉద్యమం చేపట్టిన దీని సాధిస్తామని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా తెలిపారు.

## 3 ఏళ్లలో 200 కొత్త వందేభారత్ రైళ్లు: అశ్వినీవైష్ణవ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):2025-26లో 2వేల జనరల్ కోచ్ల తయారీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ఏడాది 100% ఎలక్ట్రిఫికేషన్ పూర్తిచేస్తామని చెప్పారు. మూడేళ్లలో 200 కొత్త వందేభారత్ రైళ్లు, 100 అమృత్ భారత్, 50 నమో భారత్ ర్యాపిడ్ రైళ్లు,

17,500 జనరల్, నాన్ ఏసీ కోచ్లు అందుబాటులోకి వస్తాయన్నారు. కొత్త లైన్లు, డబ్లింగ్, ఫ్లైఓవర్, అండర్ పాస్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామా చేయండి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లొ ప్రవేశపెట్టిన బడ్జెట్ లొ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందనీ, బీజేపీ తెలంగాణ పార్లమెంట్ సభ్యులు వెంటనే రాజీనామా చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీస్కొని రావాలని తెలంగాణ పై ఇంత వివక్ష చూపడం శోచనీయం

అని నిరసనగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా స్థానిక రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపిన కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలొ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముప్పవరపు భారతి ఘన విజయం

గుంటూరు(జనం రిపోర్టర్)ఈరోజు అనగా సోమవారం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో శ్రీమతి ముప్పవరపు భారతి గారు 51 వ డివిజన్ కార్పొరేటర్ గెలుపొందారు. వారికి స్థానిక ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డివిజన్ ప్రజలు శుభాకాంక్షలు తెలిపినారు. ముప్పవరపు భారతి గారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉత్తమ బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకుంటున్న కాగొల్ల ఆదినారాయణ

నార్పల మండల (జనం రిపోర్టర్ ):కేంద్రంలో సబ్ స్టేషన్ నందు పనిచేయుచున్న కాగొల్ల ఆదినారాయణ ఉత్తమ ఉద్యోగ అవార్డు , రఘు మరియు, మణికంఠ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది అదేవిధంగా తమ తోటి ఉద్యోగస్తులు అభినందనలు తెలియజేయడం జరిగింది

## కురుమల ఆరాధ్య దైవం బీరప్ప గుడి ధ్వంసం గుడిని కూల్చినందుకు నిరసనగా రాస్తారోకో.. కురుమ కులస్తుల ఆధ్వర్యంలో హైవే దిగ్బంధం

రామడుగు, (జనం రిపోర్టర్ ):కురుమ కులస్థులు ఆరాధ్య దైవ%శీ%గా కొలిచే, కోరిన వారికి కొంగు బంగారమై నిలిచే కులదైవం బీరప్ప స్వామి వారు.అలాంటి బీరప్ప స్వామి దేవాలయం ఆవరణలోని పలు విగ్రహాలను ఓ అగ్ర కులస్తుడు ధ్వంసం చేసిన సంఘటన రామడుగు మండలం కొక్కెరకుంట గ్రామం లో చోటు చేసుకుంది.సదురు వ్యక్తి పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కురుమ సంఘ%శీ% నాయకులు ఆందోళనకు దిగారు.కరీంనగర్ జిల్లా రామడుగు మండలం కొక్కెరకుంట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బీరప్ప దేవాలయం గుడిని కూల్చిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో రామడుగు మండలం వెదిర ఎక్స్ రోడ్ జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారిని రాస్తారోకో

చేపట్టి దిగ్బంధం చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ....అగ్రవర్ణ కులస్తులు కొక్కరకుంట గ్రామంలో గుడిని కూల్చారని కూల్చిన గుడిని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే గుడిని కూల్చిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారి కావడంతో సుమారు గంటకు పైగా రాస్తారోకో చేపట్టడంతో రోడ్డుపై ట్రాఫిక్ సుమారు రెండు కిలోమీటర్లకు పైగా స్తంభించింది.. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి రాస్తారోకో చేపట్టిన కురుమ కులస్తులకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కరకుంట కురుమ సంఘం సంఘం నాయకులు మేకల ప్రభాకర్ యాదవ్, నాగం సంపత్ కుమార్,వేముండ్ల కానుకయ్య జిల్లా కడారి ఐలయ్య, కర్రే రాజు ఎలుక పెళ్లి లచ్చయ్య, కూర గట్టయ్య, కెంచా శేఖర్, చిగుల్లా శ్రీనివాస్, ఎల్లమ్మల నరసింహారాజు, వేముండ్ల కుమార్ దయ్యాలా రాజకుమార్ కుర్మా సంగం నాయకులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపైకి దూసుకెళ్లిన శ్రీ చక్ర స్పేస్ స్కూల్ బస్సు

మెట్ పల్లి, (జనం రిపోర్టర్ ):జగిత్యాల జిల్లా మెట్ పల్లి అరపేట్ శివారులోని ప్రైవేట్ స్కూల్ అయినా శ్రీ చక్ర స్పేస్ స్కూల్ బస్సు డ్రైవర్ అజాగ్రత్త వల్ల ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో స్వల్ప గాయాలయ్యాయి. పట్టణంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద సోమవారం సాయంత్రం ఈ ఘటన జరిగినట్లుగా సమాచారం.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని శ్రీ చక్ర స్పేస్ హైస్కూల్ బస్సు విద్యార్థులను స్కూలు నుంచి ఇంటికి తీసుకు వెళుతున్న క్రమంలో బస్సు డ్రైవర్ అజాగ్రత్త వల్ల భారత్ పెట్రోల్ బంక్ వీధి మూలమలుపు వద్ద ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన ఓ యువకుడు తన తల్లిని బైక్

పై ఎక్కించుకొని భారత్ పెట్రోల్ బంక్ వీధి గుండా గవర్నమెంట్ హాస్పిటల్ వైపు వెళ్తున్న నేపథ్యంలో స్కూలు బస్సు ఢీకొనడంతో ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయని అన్నారు. స్థానికులు గమనించి బస్సు నిలిపి, నిర్లక్ష్యంగా ఫోన్ చూస్తూ బస్సు నడుపుతున్న డ్రైవర్ ను మందలించారు. ఈ సంఘటనలో యువకుడి కాలికి, తల్లికి తలకు స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించినట్లుగా సమాచారం.

## న్యాయవాదులకు క్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమం :వైద్యాధికారి అల్లాల అంజిరెడ్డి.

మెట్ పల్లి,(జనం రిపోర్టర్ ): జగిత్యాల జిల్లా మెట్ పల్లి సివిల్ కోర్ట్ ఆవరణలో సివిల్ కోర్టు సీనియర్ న్యాయమూర్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో న్యాయమూర్తులకు,న్యాయవాదులకు క్యాన్సర్ నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్లాల అంజిత్ రెడ్డి వైద్యాధికారి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ క్యాన్సర్ సంబంధిత లక్షణాలను త్వరితగతిన గుర్తించినట్లయితే ఆ వ్యాధికి చికిత్స అందించడం సులభ తరమవుతుందని ముఖ్యంగా ఆడవాళ్ళలో బ్రెస్ట్ క్యాన్సర్, సర్విక్ల్ క్యాన్సర్. మగవారిలో పొగాకు వాడకం వల్ల పొగ త్రాగడం వల్ల వచ్చే ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్ (ఓరల్ క్యాన్సర్) తదితర క్యాన్సర్ వ్యాధులకు సంబంధించి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింబాద్రి, హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి, అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ,ఏఎన్ఎం లు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాలెం గ్రామ సర్పంచ్ జన్మదిన వేడుకలు

(జనం రిపోర్టర్ ): శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ యువనాయకులు చింతలపాలెం గ్రామ సర్పంచ్ మాకెన నర్సింహ పాత్రుడు(నవీన్) జన్మదినం సందర్భంగా సోమవారం మాకెన నర్సింహ పాత్రుడు(నవీన్) ను కలిసిన నిఘా తెలుగు %ఒ% న్యూస్ స్టేట్ కో-ఆర్డినేటర్ బోని రాంబాబు, నిఘా తెలుగు న్యూస్ ఎస్.కోట నియోజకవర్గం మీడియా ప్రతినిధి రమేష్, మాల మహానాడు ఉత్తరాంధ్ర కార్యదర్శి బోని శంకర్, కొత్తవలస మండలం 45 ప్రతినిధి వానపల్లి రమేష్ తదితరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## ప్రభువు నందు పిలుపు నందుకోని యున్నారు. శ్రీమతి. డా. జె. ప్రమీల సెల్వరాజ్

పెదకాకాని (జనం) రిపోర్టర్ఈ దినము (3-2-2025). సోమవారం సాయంకాలం 5:30 సమయమందు ప్రభువు .పిలుపునందుకోనియున్న పెదకాకాని స్వస్థత శాల మనందరి ఆత్మీయ తల్లిగారైన శ్రీమతి. డా. జె. ప్రమీలా సెల్వరాజ్ అమ్మగారు ప్రభువు పిలుపునందుకొనియున్నారు. వారి భూస్థాపన కార్యక్రమము రేపు అనగా 4-2-2025 మంగళవారము ఉదయం 10 గంటలకు కాకాని స్వస్థిశాలయందు జరుగును

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్న ప్లెక్సీని చించిన అధికార పార్టీ యువత

రేపల్లె (జనం రిపోర్టర్ ): ఆదివారం రాత్రి 8 గంటలకు సమయంలో బాపట్ల నియోజకవర్గం, పిట్టలవానిపాలెం మండలం, గోకరాజుగల్లిబోయిన వారి పాలెం గ్రామాలలో విద్వేషాలు రెచ్చగొట్టటానికి రేపల్లె నియోజకవర్గం చెందిన యువకులు కొందరు పనికట్టుకుని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్లెక్సీలను చించుతుండగా గ్రామస్తులు చూసి పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించటమైనది పచ్చని పల్లెటూర్లలో ఇటువంటి చర్యలు చేయడం ఎంతవరకు సబబో ప్రోత్సహిస్తున్న వారికి తెలియాలి వీరికి తగురీతిన బుద్ధి చెప్పాలని వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానుల ఆకాంక్ష.

## నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం వేగేశన నరేంద్ర వర్మ రాజు

– బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):ఉమ్మడి గుంటూరు – కృష్ణ జిల్లాల మ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఈరోజు బాపట్ల నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలసికట్టుగా పని చేసి,కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## య్యా మా మొర ఆలకించండి

## పలుమార్లు దివ్యాంగులు వీల్ఛైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేయాలి అన్ని

## అధికారులకు వినతి. స్పందించని అధికారులు



వేటపాలెం ఫిబ్రవరి 3 ( జనం రిపోర్టర్) : అయ్యా మా మొర ఆలకించండి అన్ని అధికారులకు వినతి పత్రం ఇచ్చినస్పందించ లేదు అన్ని దివ్యాంగ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా మాట్లాడుతూ పలు ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగులకు వీల్ చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేసి జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని గతంలో ఎస్ఐ పలువురు అధికారులను కోరారు. గత కొన్నేళ్లుగా పలు పోలీసు స్టేషన్లో ఫిర్యాదులు ఇవ్వటానికి వచ్చినప్పుడు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫిర్యాదులు ఇవ్వటానికి వచ్చినప్పుడు వీల్ చైర్లు, ర్యాంపులు లేకపోవ డంతో శారీరకంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తాము సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నట్లు తెలిపారు. స్పందించిన సౌత్ కోస్టల్ గుంటూరు రేంజ్ ఐజి అన్ని పోలీస్ స్టేషన్లలో దివ్యాంగులకు అనుకూ లమైన వాతావరణాన్ని కల్పించి వీల్ చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేయమని ఆదేశించారు. నెలలు గడుస్తున తమ స్టేషన్ పరిధిలో దివ్యాంగులకు ఎటువంటి వసతులు కల్పించలేదని పేర్కొన్నారు. గుంటూరు రేంజ్ ఐ.జి ఇచ్చిన ఉత్తర్వులు బే ఖాతరు చేసారు అన్ని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగులకు ర్యాంపులు వీల్ చైర్ ఏర్పాటు చేయాలని కోరారు.గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి కి వినతి పత్రం ఇస్తున్న దివ్యాంగులు గుంటూరు రేజ్ ఐజి గారు ఇచ్చిన ఉత్తర్వుల కాపీఫోటో రైట్ అప్ ఎస్. ఐ కి వినతి పత్రం అందజేస్తున్న దివ్యాంగులు (ఫోటో రైట్ అప్ ర్యాంపు ఏర్పాటు చేయని వేటపాలెం తహశీల్దార్ కార్యాలయంఫోటో రైట్ అప్ ర్యాంపు ఏర్పాటు చేయని వేటపాలెం పోలీస్ స్టేషన్

## సురభి శ్రీధర్ ఆధ్వర్యంలో

## అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం.....

రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 03. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, 25వ. డివిజన్ చంద్రబాబు కాలనీలో ని, అంగన్వాడి కేంద్రంలో సోమవారం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్, చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ ఆధ్వర్యంలో పిల్లలకు అక్షర అభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ గౌరవ అధ్యక్షులు పెద్దంపేట్ శంకర్ గౌడ్, సంస్థ ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ చింతలపల్లి కిషన్ రావు, ఏఎస్ఐ డాక్టర్ బాయ్ శ్రీనివాస్ హాజరై పిల్లలకు అక్షర అభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అతిథులు మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్లు, ఆయలు అందిస్తున్న సేవలు వెలకట్టలేమని అన్నారు.అంగన్వాడీ కేంద్రంలో రెండు సంవత్సరాలు దాటిన పిల్లలను చేర్పించినట్లు అయితే పిల్లలను అన్ని రకాల ఎదుగుదల ఉంటుందన్నారు. ఇంగ్లీషు బోధన ఎల్కేజీ యూకేజీ విద్యను , మూడు సంవత్సరాల పిల్లలకు ఎల్కేజీ నాలుగు సంవత్సరాల పిల్లలకు యూకేజీ విద్యను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలలో అందించడం జరుగుతుందని, ఒక పూట సంపూర్ణ భోజనం తో పాటు పిల్లలకు సాయంత్రం 4 గంటల వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యను అందించటం జరుగుతుంది అని తెలిపారు. అందరూ తమ తమ చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అల్లురి సెక్టార్ సూపర్వైజర్ మమత, అంగన్వాడి టీచర్ బి.భాగ్యలక్ష్మి ,ఆయా ఎల్.ఆర్ ఈశ్వరి తోపాటు పిల్లల, తల్లులు పాల్గొన్నారు.

## గురుదక్షిణ సంస్థ లో

## ఘనంగా పల్నాటి ఉషశ్వి పుట్టినరోజు వేడుకలు

వరంగల్ (జనం రిపోర్టర్)గురుదక్షిణ స్వచ్ఛంద సేవా సంస్థ దాతల సహాయం తో ప్రతీ రోజు వందల మందికి నిత్యాన్నదానం చేయడం జరుగుతుంది.పల్నాటి ప్రవీణ్ కుమార్ మధురవాణి దంపతులు గత మూడు సం లుగా సంస్థ కు సహాయం సహకారం అందచేస్తున్నారు. వారి కూతురు ఉషశ్వి పుట్టినరోజు ను పురస్కరించుకొని మహోన్నత అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. నిర్వాహకులు మరియు ఆహారం పొందిన బాధితులు ఉషశ్వి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రోడ్డు పక్కన ఉండే అనాధలు వృద్ధులు, వికలాంగులు, మతిస్థిమితం లేనివారు, ఒక్కపూట భోజనం కోసం ఎదురు చూసేవారు, రోజువారీ కూలీలు, ప్రయాణికులు, బాటసారులు అనేకమంది కి భోజనం పెడుతున్నాము. ఈ సేవలో రోజురోజుకి భోజనం ఎక్కువ మొత్తంలో అవసరం అవుతుంది. కావున దాతలు మీ కుటుంబం లో జరిగే కార్యక్రమం ఏదైనా కనీసం 10మంది నుండి 100 మందికి భోజనం పెట్టుటకు మీకు తోచిన సహాయం మీ స్థోమతకు తగినంత మందికి భోజనం పెట్టుటకు వస్తురుపేనా లేదా ఆర్థికంగా సహాయం అందించి ఈ నిత్యాన్నదానం కొనసాగుటకు సహకరించగలరని కోరుకుంటున్నాము.నిర్వాహకులుజిధనలక్ష్మి -(శ్రీనివాస్ 7382873955, 9391343822 ఈ నెంబర్లను సంప్రదించగలరు.



## జాతీయ స్థాయి లో సత్తా చాటిన జ్ఞాన దీప్తి విద్యార్థులు

నందలూరు, (జనం రిపోర్టర్ ):జాతీయస్థాయి పరీక్షలలో మండలంలోని బస్టాండ్ సమీపంలో గల జ్ఞాన దీప్తి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా సోమవారం నాడు పాఠశాల చైర్మన్ అద్దంకి జానకినాథ్, ప్రిన్సిపల్ నిడిగంటి లక్ష్మమ్మ లు మాట్లాడుతూ స్కాలర్స్ ఇంటిగ్రల్ మ్యాథ్స్, సైన్స్ ఒలింపియాడ్ హైదరాబాద్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షలలో తమ విద్యార్థులు సత్తా చాటారని పేర్కొన్నారు. జనవరి 2 వ తేదీన బాలవికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పరీక్షలు నిర్వహించగా జనవరి 29 వ తేదీన ఫలితాలు వెలుబడ్డాయని అన్నారు. మ్యాథ్స్ విభాగంలో రెండవ ర్యాంకు లక్ష్మి జై, మూడవ ర్యాంకు షేక్ అస్మ, సైన్స్ విభాగంలో షేక్ ఆయేషా, షేక్ ముస్తకిం, షేక్ మహమ్మద్ ఇబ్రహీంలు ముగ్గురు మూడవ ర్యాంకు సాధించారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 42 కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. తమ పాఠశాల నుండి 27 మంది విద్యార్థులు హాజరుకాగా ఐదు మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. వారికి నగదు, మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. వెంకటరమణ, లక్ష్మీనరసమ్మ ,లక్ష్మీదేవి, మస్రత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

నందలూరు, (జనం రిపోర్టర్ ):మండలంలోని నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం నాడు చదువులకు ఆరాధ్య దైవం సరస్వతి దేవి పుట్టినరోజు ను వసంత పంచమి వేడుకగా జరుపుకోవాలని ఆనవాయితిగా వస్తుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి పర్యవేక్షణలో తెలుగు ఉపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ ఈ వేడుకలను నిర్వహించారు. మొదటగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ సకల విద్యలకు అధిదేవత అయిన సరస్వతి దేవి ని ఆరాధించడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని, శ్రీ పంచమి, వసంత పంచమీల విశిష్టత గురించి సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి విజ్ఞానం అనే కాంతిని ఇచ్చేది సరస్వతి దేవి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, డాక్టర్ మీసరగండ నాగేంద్రప్రసాద్, శిల్పి ఆనందచారి, బోగా వెంకటసుబ్బయ్య, విజయ కుమారి, తులసీ స్వర్ణలత, రమణమ్మ, జ్యోతి ప్రియ, పాలేటి సుబ్బరాయుడు, ఆర్. వి. రమణమ్మ, గౌరీ, గొంటుముక్కుల వెంకటరమణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో నేటి నుండి శ్రీశ్రీశ్రీ జములమ్మ బ్రహ్మోత్సవాలు

## భాజా భజంత్రీల మధ్య జములమ్మ దేవి పట్టు వస్త్రాల ఊరేగింపు

అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ): అమరచింత మునిసిపాలిటీ శివారులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ జములమ్మ దేవి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. పట్టు వస్త్రాల, వెండి ఆభరణాల ఊరేగింపు ను జములమ్మ దేవాలయ ధర్మకర్త మంగలి నరసింహులు ఆలయ కమిటీ సభ్యులు తాటికొండ వేణుమాధవ్, దేవి భక్తులు పట్టు వస్త్రాలను తాటి కొండ విజయ్ కుటుంబ సభ్యులు ఈ సంవత్సరం ప్రారంభం అయ్యే జములమ్మ దేవి ఉత్సవాలకు పట్టు వస్త్రాలను శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం నుండి ఊరేగింపుతో జములమ్మ దేవి ధర్మకర్త మంగలి నరసింహులు తో కలిసి జములమ్మ దేవి అమ్మవారికి సమర్పించారు.అదేవిధంగా ఆలయ కమిటీ సభ్యులు నేటి నుండి ప్రతి మంగళవారం రోజు ప్రారంభం అయ్యే జములమ్మ దేవి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకొని అమ్మవారి కృపకు ప్రాప్తులు కాగలరని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు , శివ స్వాములు ,హిందూ ధర్మ సంరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గీర్వాణి లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

చొప్పదండి,(జనం రిపోర్టర్ ):పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో వసంత పంచమి ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా ఈ వసంత పంచమి ఉత్సవం జరుపుకుంటామని హిందూ సంప్రదాయాల్లో ఎంతో ముఖ్యమైన పండగని, అనంతరం గురువుగారి చేత నూతన విద్యార్థులకు అక్షరభ్యాసం చేయించడం జరిగింది. ఈరోజు ప్రవేశం పొందిన వారికి పాఠశాలలో ఉచిత ప్రవేశాలు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన, అనూష, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## వేదాలు ఎన్ని ఉన్నా మానవాళికి ఆయుర్వేదమే మిన్న.

## శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మఠం విరూపాక్ష స్వామిజీ

వేటపాక (జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లాఎటపాక మండలంవేదాలు ఎన్ని ఉన్నా కానీ మానవాళికి ఆరోగ్య ప్రధాయు ఆయుర్వేదమే అని శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ విరూపాక్ష స్వామీజీ సోమవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ను కలుసుకున్న సందర్భంగా అన్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని తదుపరి మంత్రోచ్ఛరణ లిఖిత వస్త్రాన్ని జమాల్ ఖాన్ మెడలో వేసినారు. జమాల్ ఖాన్ సేవలను తాను మీడియా మాధ్యమాల ద్వారా చూసి చాలా ఆనందం కలిగిందని మానవసేవయే మనిషికి మాధవ సేవ అని నేటి సమాజంలో వ్యక్తిగత స్వార్థంతో మనిషి తన చుట్టూ వలయం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నాడని



సాటి మానవుడికి సహాయం చేసే గుణాన్ని కలిగి ఉండటం లేదని ఈ సందర్భంగా అన్నారు. మనిషిని మనిషి ప్రేమించటం దయాగుణం కలిగి ఉండటం, దీనుల పట్ల జాలి కరుణ చూపి ఎంతో కొంత వితరణ చేస్తూ తను భూమిపై జన్మించినందుకు ఒక సార్థకత కలిగి ఉండాలన్నారు. జమాల్ ఖాన్ ప్రజాసేవలో చూశానని ఆయన ఆత్మీయత ప్రేమతో పలకరింపు పేదలకు వెన్ను తట్టి నేనున్నానని ధైర్యం చెప్పే వ్యక్తి జమాల్ ఖాన్ అని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు వృద్ధులకు నిర్వాసితులకు పేదల పెళ్లిళ్లకు పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు అగ్ని ప్రమాద బాధితులకు ఇంటి యజమానులు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు ఆసరాగా ప్రత్యక్ష దైవముల వెళ్లి ఆర్థిక సహకారం అందించటం చాలా గొప్ప విషయం అన్నారు. తాను ఆయురారోగ్యాలతో జీవిస్తూ మరెందరికో తాను సహాయాలు అందించాలని భగవంతుని కోరుతున్నానని తెలిపారు.

## ఎంపీటీసీ స్థానాల మార్పులకు కలెక్టర్ ఆమోదం..

అశ్వారావుపేట, ఫిబ్రవరి 03 , (తెలంగాణం):అశ్వారావుపేట పట్టణం మున్సిపాలిటీగా మారిన క్రమంలో ఎంపీటీసీ స్థానాల మార్పు అనివార్యమైయ్యింది. గతంలో మండల పరిధిలో 17 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 11 స్థానాలకు కుదిస్తూ అవి తిరుమలకుంట,నందిపాడు, గుమ్మడివల్లి,బచ్చువారిగూడెం,గాండ్లగూడెం, నారాయణ పురం,కొత్త మామిళ్ళ వారిగూడెం,వినాయక పురం,ఉట్లపల్లి,అచ్చుతాపురం,నారం వారిగూడెం కలవు.గతంలో పెరియిగూడెం -2 ఎంపీటీసీ పరిధిలో వున్నా పాత అల్లిగూడెం గ్రామపంచాయతీ ని దగ్గర గా వున్నా నారం వారిగూడెం ఎంపీటీసీ పరిధిలో చేరుస్తూరూపొందించిన ఫైల్ పై జిల్లా కలెక్టర్ సంతకం చేసినట్టు అధికారులు ప్రకటించారు.అందుకు సంభందించి వివరాలను స్థానిక ఎంపీడీవో,తహసీల్దార్,అశ్వారావుపేట మునిపాలిటీ కార్యాలయాలలో, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డు పై ఉంచినట్టు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు..

## లక్ష డప్పులు.. వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

అశ్వారావుపేట, (జనం రిపోర్టర్ ): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్ తో సామాజిక ఉద్యమ నేత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ నెల 7న హైదరబాద్ లో జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులు బహిరంగ సభకు సంబందించిన పోస్టర్ ను అశ్వారావుపేట మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదిన జరిగే భారీ బహిరగా సభను విజయవంతం చేయాలని ప్రతి ఒక మాదిగ బిడ్డ డప్పులతో రావాలని పిలుపు ఇచ్చారు. ఈ సభతో రాష్ట్ర ప్రభుత్వం మేడలు వంచి ఏబిసిడి రిజర్వేషన్ సాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు అశ్వరావుపేట మాదిగ యువత పాల్గొన్నారు.

## రామగుండం పెద్దంపేట్,

## రైల్వే పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం...?

రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 03.పెద్దంపేట రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లు జీఆర్పీ ఎస్ఐ మహేందర్, గుర్తించారు. యువకుని వయస్సు 35 నుంచి 40 ఏండ్ల మధ్య ఉంటుందని, నీలం రంగు టీ షర్టు, నలుపు రంగు నైట్ ప్యాంటు ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. మృతుని ఛాతీపై అమ్మ అని పచ్చబొట్టు ఉందని చెప్పారు. ఇది ఆత్మహత్యా లేదా...? మరే ఇతర కారణాలు వల్ల మరణించాడా..? అనేది తెలియాల్సి ఉందన్నారు. మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ అస్పత్రికి తరలించామన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే 8328512176, 9701112343 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం....!!

## ఆరు గ్యారంటీ లతో రైతులను అరిగోస పెడుతున్నారు...!!

### నవాబుపేట్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంతమోళ్ల దయాకర్ రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్(జనం రిపోర్టర్ ):రైతు సంక్షేమమే ధ్యేయంగా పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంతమోల్లా దయాకర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం నవాబుపేట్ మండల కేంద్రంలోబీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రైతు వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెబుదామని రైతుకు చేసిన మోసానికి వ్యతిరేకంగా రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 05 న రైతు దీక్ష చేపడుతామని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ రైతు సంక్షేమాన్ని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని నట్టేట ముంచుతోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.రైతు భరోసాను నమ్ముకొని రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి,విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతు సమస్యలను కాంగ్రెస్ గాలికొదిలేసిందన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు భరత్ రెడ్డి, సలహాదారు విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత కుమార్,పురుషోత్తం చారి, జనరల్ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి, కోశాధికారి జగన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ మాణిక్ రెడ్డి, ఉపాధ్యక్షులు, యూత్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్,ఎస్సి సెల్ కావాలి రాజు,బీసీ సెల్ శ్రీకాంత్ గౌడ్, కార్యనిర్వహణ అధికారి మాణిక్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఇబ్రహీం, పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 1989లో కానిస్టేబుల్ నుండి

## 2025న ఏ ఎస్ ఐగా ప్రమోషన్ పొందిన

### విశ్వకర్మ రవీంద్రచారి కి శుభాకాంక్షలు తెలిపిన నవాబుపేట్ ఎస్సై అరుణ్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ): నవాబుపేట పోలీస్ స్టేషన్లో ఎడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న విశ్వకర్మ రవీంద్ర చారికి మోమిన్ పెట్ సిఐ నవీన్ కుమార్, నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్, ధన్యవాదాలు తెలిపారు. ఏఎస్ఐ గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో నాకు 1989 ఏఆర్ కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరడమైనది అక్కడి నుండి 2009న రంగారెడ్డి జిల్లా అంబర్పేట్ లో ఏ ఆర్ కానిస్టేబుల్ గా చేయడమైనది అక్కడినుండి 2010న ఏ ఆర్ గన్మెన్ గాచేయడమైనది అక్కడినుండి 2016లో ధరూర్ మహిళ పోలీస్ స్టేషన్లోకు హెడ్ కానిస్టేబుల్ గా ట్రాన్స్ఫర్ అవ్వడమైనది దారూర్ పిఎస్ లో 4. నాలుగు సంవత్సరాలు పనిచేయడమైనది అక్కడినుండి నవాబు పేట్ పోలీస్ స్టేషన్కు బదిలీపై రావడమైనది ఇక్కడ గత మూడు సంవత్సరాల నుండి డ్యూటీ చేయడంవల్ల గత రెండు సంవత్సరాల క్రితం ఎస్పీ ఆధ్వర్యంలో అవార్డు రావడమైంది నవాబు పేట్ పోలీస్ స్టేషన్లో పనులు సమయపాలనతో స్వచ్ఛందంగా నిర్మించినందుకు వికారాబాద్ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఏ ఎస్ ఐ గా ప్రమోషన్ రావడం ఎంతో అదృష్టం అని నూతనంగా ఏఎస్ఐ గా బాధ్యతలు నిర్వహించిన రవీంద్ర చారి అన్నారు. సిఐ నవీన్ కుమార్. ఎస్సై అరుణ్ కుమార్. నవాబుపేట పోలీస్ సిబ్బంది, రవీంద్ర చారి కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉక్రెయిన్ భీకర దాడులు.. రష్యాలో విమానాల నిలిపివేత

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరోసారి ఉధృతమైంది. తాజా దాడుల నేపథ్యంతో కీవ్ సైన్యం రష్యా భూభాగాల్లో విరుచుకుపడుతోంది. అక్కడి ఇంధన స్థావరాల నాశనమే లక్ష్యంగా ముందుకు పోతోంది. దీంతో అప్రమత్తమైనట్లు మాస్కో వర్గాలు ప్రకటించుకున్నాయి. అస్ట్రాఖాన్ రీజియన్‌లోని ఇంధన స్థావరం ఉక్రెయిన్ డ్రోన్ దాడుల్ని జరిపిందని అక్కడి గవర్నర్ ఇగోర్ బాబుష్కిన్ టెలిగ్రామ్ ద్వారా ప్రకటించారు. ఈ ఆ దాడిలో ఎటు వంటి ప్రాణ నష్టం వాటిల్లలేదని తెలిపారాయన. అదే రీజియన్‌లోని గ్లూస్ ప్లాంట్‌పైనా, మరో ఎనర్జీ సెంటర్‌పై దాడి జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ దాడులను కీవ్ వర్గాలు ధృవీకరించాయి. ఉక్రెయిన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో.. అస్ట్రాఖాన్‌తో పాటు పలు రీజియన్లకు విమానాల సర్వీసులను రద్దు చేసినట్లు ఆ దేశ పౌరవిమానాయాన విభాగం రోసావయాట్సియా ప్రకటించింది. 2022 ఫిబ్రవరిలో ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలైనప్పటి నుంచి.. రష్యాలోని ఎనర్జీ, రవాణా, సైన్య సంబంధిత ఉత్పత్తుల కేంద్రాలపై ఉక్రెయిన్ దాడులు చేస్తూనే ఉంది.

## ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మార్మోగుతుంది

దిల్లీ: భారత్ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ఇటీవల దావోస్ పర్యటనలోనూ గమనించానని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న బాబు మీడియాతో మాట్లాడారు. అప్పుడు ఐటిపై ఇప్పుడు ఏఐపై దృష్టి పెరిగిందని తెలియచేశారు. 2047 కల్లా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. ఏఐ సాంకేతికలో భారత్ ప్రముఖ పాత్ర వహించనుందని, ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మార్మోగుతోందని చంద్రబాబు వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. పన్ను సంస్కరణల్లో చాలా మార్పులు జరిగాయని, ఎంఎస్ఎంఈ పాలసీ గేమ్ ఛేంజర్ గా మారబోతోందని సూచించారు. ఇప్పుడు పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్ విధానమే ఉందని, భారత్ లో పెట్టుబడు పెట్టేందుకు చాలామంది ముందుకొస్తున్నారని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. పలు రంగాల్లో భారీగా పెట్టుబడులు రాబోతున్నాయని, నూతన ఆవిష్కరణలతో మౌలిక సదుపాయాల కల్పన పెరుగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. వృద్ధిరేటు పెంచేలా ఈ బడ్జెట్ ఉందని, ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య వేత్తల్లో భారతీయులే ప్రముఖంగా ఉంటున్నారని, సంపద సృష్టించాలని, అది పేదలకు పంచాలని చంద్రబాబు పేర్కొన్నారు.

## కాంగోలో భీకర యుద్ధం.. 700 మంది మృతి

గోమా : కాంగో సైన్యం, రువాండా మద్దతున్న ఎం23 తీవ్రవాదుల మధ్య భీకర యుద్ధం సాగుతోందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. ఈ పోరాటంలో కనీసం 700 మంది చనిపోగా మూడు వేల మంది వరకు గాయాలపాలయ్యారని పేర్కొంది. ఇప్పటికే గోమా నగరాన్ని, ఒక అంతర్జాతీయ విమానాశ్రయాన్ని స్వాధీనం చేసుకున్న తీవ్రవాదులు దక్షిణాన ఉన్న కివు ప్రావిన్స్‌లోకి శరవేగంగా చొచ్చుకు వస్తున్నారని వెల్లడించింది. ఈ క్రమంలో జరుగుతున్న పోరులో భారీగా ప్రాణనష్టం సంభవించిందని వివరించింది. తీవ్రవాదులు మరో విమానాశ్రయాన్ని కూడా స్వాధీనం చేసుకునే ప్రమాదముందని హెచ్చరించింది. దక్షిణ కివు ప్రావిన్స్‌లోని కొన్ని గ్రామాలను ఆర్మీ తిరిగి స్వాధీనం చేసుకున్నారని ఐరాస పేర్కొంది. గోమా తీవ్రవాదుల వశం కావడంతో విదేశీ సాయుధ ముఠాలు లొంగుబాట పట్టడం, పెద్ద సంఖ్యలో సైనికులు చనిపోవడంతో కాంగో ఆర్మీ బలహీనపడిందని వివరించింది. కాంగోలోని సాయుధ గ్రూపుల్లో ఎం23యే అతిపెద్దది.

## అమెరికాలో మరో విమానానికి తృటిలో తప్పిన పెను ప్రమాదం

హ్యూస్టన్ (అమెరికా) : అమెరికాలో మరో విమానానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. భారత స్థానిక కాలమానం ప్రకారం సోమవారం తెల్లవారుజామున అమెరికాలో హ్యూస్టన్ నుంచి న్యూయార్క్ వెళ్లే యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం జార్జిబుష్ అంతర్జాతీయ విమానాశ్రయంలో టేకాఫ్ అవుతుండగా, దాని రెక్కలలో ఒకదాని నుంచి మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన విమానాశ్రయ సిబ్బంది విమానంలో నుంచి ప్రయాణీకులను దింపేశారు. ఈ క్రమంలో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని హ్యూస్టన్ ఫైర్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అమెరికాలో వరుస విమాన ప్రమాదాలు ప్రయాణికులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. గడిచిన మూడు రోజుల్లోనే రెండు విమాన ప్రమాదాల సంభవించగా.. తాజాగా మరో విమానానికి ప్రమాదం తప్పింది.

## తెలంగాణ ఈఏపీ సెట్ షెడ్యూల్ రిలీజ్

హైదరాబాద్ : తెలంగాణ ఈఏపీ సెట్ షెడ్యూల్ ను ఉన్నత విద్యామండలి సోమవారం వెల్లడించింది. రాష్ట్ర ఇంజినీరింగ్. అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్షల (ఈఏపీ సెట్) షెడ్యూల్ ను విడుదల చేసింది. ఏప్రిల్ 29 నుంచి మే 5 వరకు ఈఏపీ సెట్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి తెలిపింది. ఈఏపీ సెట్ పరీక్షలు జేఎన్‌టీయూ నిర్వహించనుంది.

# చిటికెలో సమస్త సమాచారాన్నిఅందిస్తున్న కృత్రిమమేధ యాప్‌లు

### అంతా.. ఏఐమయం
### అక్షరాలు, అంకెల విశ్లేషణ
### మొదలు సొంతంగా నేర్చుకొని
### చెప్పగల సామర్థ్యం సొంతం

'బూన్ గైడ్ ఉండగా.. పరీక్షల భయం దండగ'.. ఈ మాట ఎప్పుడైనా విన్నారా? దేశంలో పర్సనల్ కంప్యూటర్లు (పీసీ) సామాన్యులకు అందుబాటులోకి రాని 1980లలో కాలేజీ కుర్రాళ్లు తమను పరీక్షల గండం గట్టెక్కించే గైడ్ గురించి గొప్పగా చెప్పుకొనే మాట అన్నమాట. అయితే కాలంతోపాటు కంప్యూటర్ల పనితీరు, సామర్థ్యాలు అనూహ్యంగా పెరగడంతో ఇప్పుడు విద్యార్థులు మొదలు ఉద్యోగుల దాకా ఏ రంగానికి చెందిన వారికి కావాల్సిన సమాచారమైనా చిటికెలో అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్(ఏఐ) సాంకేతికత యావత్ ప్రపంచాన్ని అబ్బురపరుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఐ అప్లికేషన్లు, వాటి ఉపయోగాలపై కథనం.

హైదరాబాద్-కృత్రిమ మేధ (ఏఐ) రంగం కేవలం ఐదంటే ఐదేళ్లలో ప్రపంచ గమనాన్ని మార్చేసింది. అదెలాగో తెలియాలంటే జనరేటివ్ ఏఐ ఎదుగుదలను చూడాలి. ఓపెన్ ఏఐ అనే సంస్థ 2019లో తొలిసారి 'జీపీటీ%-%2'ను అందుబాటులోకి తెచ్చింది. ఎలాంటి ప్రశ్నలడిగినా తడుముకోకుండా అక్షరాల్లో బదులివ్వడం దీని ప్రత్యేకత. అయితే ఓపెన్‌సోర్స్ కోడ్ అందరికీ అందుబాటులో ఉండటంతో ఏఐ వేగంగా అభివృద్ధి చెందింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఏఐ అప్లికేషన్ల శకం మొదలైంది.

### అందరికీ చిరపరిచితం సిరి, అలెక్సా..

మనలో చాలామందికి చిరపరిచితమైన చాట్‌జీపీటీ వర్చువల్ అసిస్టెంట్ అప్లికేషన్. సిరి, అలెక్సా, 'ఓకే గూగుల్' లాంటివన్నీ ఈ కోవకు చెందిన జనరేటివ్ ఏఐ అప్లికేషన్లే. మీరేదైన ప్రశ్న అడిగితే.. ఇంటర్నెట్ మొత్తాన్ని వెతికి సమాధానాలు చెబుతాయి. స్క్రీన్లపై అయితే పదాల రూపంలో.. మొబైల్‌ఫోన్లు ఇతర గాడ్జెట్ల ద్వారానైతే మాటల్లో బదులిస్తాయి. ఇవి కాకుండా ఫొటోలు, వీడియోలను గుర్తుపట్టేందుకు, వాటిని వర్గీకరించేందుకు గూగుల్ ఫొటోస్, డీప్‌ఆర్ట్ వంటివి అందుబాటులో ఉన్నాయి. మీకు ఇంగ్లిష్ అంత బాగా రాకపోయినా...తప్పుల తడకలా ఉండే వాక్యాలను కూడా సరి చేయాలంటే 'గ్రామర్‌లీ', 'క్విల్‌బోట్' వంటి ఏఐ అప్లికేషన్లు వాడుకోవచ్చు. అంకెల్లోని సమాచారాన్ని (ఎక్సెల్ షీట్లు) చదివేసి విశ్లేషించేందుకు 'జూలియస్.ఏఐ' ఉపయోగపడుతుంది. ఆఫీసుల్లో ఉద్యోగులకు నిత్యం ప్రాణ సంకటంగా మారే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లకు 'కాన్వా'తోపాటు బోలెడన్ని అప్లికేషన్లు అందుబాటులో ఉన్నాయి.

### అంచనాలకూ ఏఐ యాప్స్..

ఇప్పటివరకు మనం చూసిన అప్లికేషన్లన్నీ నెట్‌లో ఉన్న సమాచారం ఆధారంగా పనిచేస్తాయి. కానీ ప్రిడిక్టివ్ అనలటిక్స్ రకం ఏఐ అప్లికేషన్లు ఉన్న సమాచారం ఆధారంగా అంచనాలు కట్టేందుకు వాడతారు. ప్రముఖ ఐటీ కంపెనీ 'ఐబీఎం' వాట్సన్ పేరుతో సిద్ధం చేసిన జనరేటివ్ ఏఐ అప్లికేషనే అందుకు ఉదాహరణ. ఆరోగ్య రంగంలో కొత్త సంచలనం ఇది. ఇమేజ్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఇది ఎక్స్-రేలను చదివేస్తుంది. వైద్య నివేదికలు, వైద్య పరిశోధనలకు సంబంధించిన సమాచారాన్ని (సైంటిఫిక్ జర్నళ్ల ద్వారా) ఔపోసన పట్టేస్తుంది. ఈ సమాచారం ఆధారంగా వైద్యుల కంటే ముందే కేన్సర్ వంటి ప్రాణాంతక జబ్బులను కూడా కచ్చితంగా గుర్తించేలా దీన్ని సిద్ధం చేశారు. 'అడా', 'బాబిలోన్ హెల్త్' వంటివి కూడా మన ఆరోగ్య సమాచారాన్ని విశ్లేషించి సలహా సూచనలు ఇవ్వగలిగే ఏఐ అప్లికేషన్లు.

### సొంతంగా సృష్టిస్తాయి కూడా...

మనిషిని, యంత్రాన్ని వేరు చేసేదేమిటని ఎవరిని అడిగినా చెప్పే సమాధానం యంత్రం సొంతంగా ఏదీ సృష్టించలేదని చెబుతారు. అది నిజం కూడా. కానీ జనరేటివ్ ఏఐ అప్లికేషన్లతో ఈ పరిస్థితి కూడా మారిపోయింది. 'డాల్-ఈ', 'మిడీజర్నీ' వంటి అప్లికేషన్లు సొంతంగా బొమ్మలు గీయగలవు. సంగీతాన్ని సృష్టించగలవు. కర్ణాటక సంగీతాన్ని నేర్చుకొని తమదైన రాగాలు తయారు చేయగలవు కూడా..! అంతెందుకు.. ఒక సినిమా స్టోరీ రాయాలనుకోండి.. కథ తాలూకూ ప్రధాన ఇతివృత్తాన్ని చెబితే చాలు.. ఏఐ అప్లికేషనే స్క్రీన్ ప్లేతో కలిపి కథ మొత్తాన్ని రాసిచ్చేస్తుంది!

### దబ్బు లెక్కలకూ యాప్‌లు..

స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులంటే ఒకటికి పదిసార్లు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంటుంది. అలాగే ఫలానా కంపెనీ షేర్ కొన్నేళ్లుగా ఎలాంటి లాభాలు తెచ్చిపెడుతోందో? లేదా ఇబ్బందులు ఎదుర్కొంటోందో తెలియాలి. అయితే 'మింట్', 'రాబిన్‌హుడ్' వంటి అప్లికేషన్లు ఈ పనులన్నీ చిటికెలో చక్కబెట్టేస్తాయి. లార్జ్ లాంగ్వేజ్ మాడ్యూల్స్ (ఎల్ఎల్ఎం) ఆధారంగా కంపెనీల ఆర్థిక పరిస్థితులన్నింటినీ మదించి పెట్టుబడుల సలహాలిస్తాయి.

### డీప్‌సీక్ రాకతో విప్లవం..

తాజాగా 'డీప్‌సీక్' సృష్టించిన ప్రభంజనం అంతాఇంత కాదు. లార్జ్ లాంగ్వేజ్ మోడల్ (ఎల్ఎల్ఎం) ఏఐ అభివృద్ధికి భారీ స్థాయిలో నిధులు ఖర్చవుతాయన్న ఊహలను పటాపంచలుచేస్తూ చైనా సంస్థ డీప్‌సీక్ అభివృద్ధి చేసిన ఓపెన్ సోర్స్ ఆధారిత ఎల్ఎల్ఎం మోడల్ 'ఆర్1'ను చూసి ఎన్విడియా వంటి దిగ్గజ సంస్థలే నోరెళ్లబెట్టాయి. ఇప్పుడున్న ఏఐ మోడల్స్‌కన్నా ఎంతో మెరుగైన తార్కిక విశ్లేషణ సామర్థ్యం డీప్‌సీక్ ఆర్1కు ఉండటమే దాన్ని మరో మెట్టుపై నిలబెడుతోంది. దీని రాకతో ఏఐ రంగంలో విప్లవాత్మక మార్పులు ఖాయం.

# యాసంగిలో అరిగోస

యాసంగి సీజన్ రైతులకు అరిగోసను చూపిస్తున్నది. వ్యవసాయం సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. ఒకటేమిటీ అనేక కష్టాలు రైతన్నలకు సవాల్‌గా నిలుస్తున్నాయి. ఎప్పటిలాగే ప్రయివేటు వడ్డీల బారీన పడుతున్నారు. అప్పుల తిప్పలు తప్పడం లేదు. రైతు సంక్షేమ పథకాల అమలు ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కిలా ఉంది. ఒక్కో రైతుకు రూ.12 వేలకు లోబడి రుణమాఫీ చేయడానికి రూ.49,500 కోట్లు అవసరం. కేంద్ర సర్కారు సహాయ నిరాకరణతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైంది. అలాగే సాగునీటి సమస్యలూ వేధిస్తున్నాయి. లక్షల కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత కూడా సాగునీటి ఇబ్బందులు ఇంకా తలెత్తడం, కొనసాగుతుండటం ఆందోళనకరం. భూగర్భజలాలు పడిపోవడం, మోటార్లు కాలిపోవడం సర్వసాధారణమైంది. బోర్లు ఎండిపోయి, మోటార్లు కాలిపోయి పంటలు నీటి ఎద్దడికి గురవుతున్నాయి. సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతు కాక, లోవోల్టేజీ సమస్యలతో రైతులు కష్టాలకడలిలో ఉండిపోతున్నారు. యాసంగి నేపథ్యంలో కొన్ని జిల్లాల్లో ముందస్తుగా సాగుచేయడంతో ప్రత్యేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సకాలంలో తెరవరు. ఒకవేళ తెరిచినా పనితీరు అంతంతే. కనీస మద్దతు ధరల కంటే తక్కువకు ప్రయివేటు మిల్లర్లకు అమ్మి నష్టపోవాల్సి వస్తున్నది. ఆరుగాలం పడ్డ శ్రమను కోల్పోతారు. దోపిడీకి గురయ్యే పరిస్థితి. కేంద్రాలను కొద్దిరోజులు ఉంచి ఆ తర్వాత మూసేస్తారు. ఆలస్యంగా వచ్చిన పంటలను చచ్చినట్టు బయట అమ్ముకోవాల్సిందే. మరోదారిలేదు. దీంతో కనీస మద్దతు ధరకు ఇరవై శాతం మేర తక్కువకు విక్రయించాల్సి వస్తున్నది.ప్రభుత్వ ప్రణాళిక సరిగ్గా లేకపోవడంతో నష్టం రైతుల నెత్తిమీద పడుతున్నది. వేరుశెనగ రైతులకు కొనుగోలు కేంద్రాలు లేక, మద్దతు ధర అందక అవస్థలు తప్పడం లేదు. సహకరించడంలో సర్కారీ మార్క్‌ఫెడ్ విఫలమవుతున్నది. సాధారణంగా అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు యాసంగి సీజన్ ఉంటుంది. మొత్తం పంటల్లో డెబ్బయి ఎనిమిది శాతం మాత్రమే ఖాస్తులోకి వచ్చింది. వరిసాగు తగ్గింది. ఇతర ఆహార ధాన్యాల సాగు 79 శాతానికి పడిపోయింది. వ్యవసాయానికి గానీ, రైతులకుగానీ సాయం సమయానుకూలంగా చేరడం లేదు. రైతు భరోసా దగ్గర నుంచి రుణమాఫీ వరకు అమల్లో విపరీతమైన జాప్యం చోటుచేసు కుంటున్నది. రుణమాఫీ అరవైశాతం మంది రైతులకే వర్తిస్తుండగా, మిగిలిన వారికి ఉత్తచెయ్యే. అలాగే కొంత మంది రైతులకు రెన్యూవల్ చేయకపోవడంతో కొత్తగా సహకార అప్పులు సైతం పుట్టడం లేదు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సైతం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు రుణాలి వ్వడంలో తాత్సారం చేస్తున్నది. 2023 నుంచి ఇప్పటివరకు నాలుగు వందల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్టు మీడియాలో వార్తలొచ్చాయి. సగటున రోజుకో రైతు తనువు చాలిస్తుండటం ఆందోళనతోపాటు ఆవేదన కలిగించేదే. వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. రైతన్నలవి ఆత్మహత్యలు కాదనీ, సర్కారీ హత్యలేనని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. మెదక్, ఆదిలాబాద్, హన్మకొండ, మహబూబాబాద్, వరం గల్, జనగామ, నల్లగొండ, సిద్ధిపేట, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాల్లో రైతులు విగతజీవులవు తుండటం దురదృష్టకరం. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ 'రైతుడిక్లరేషన్'లో రుణమాఫీ, రైతుభరోసా, కౌలురైతులతోపాటు భూమిలేని నిరుపేదలకు ఆర్థిక సాయం చేస్తానంది. కాగా ఈ హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కారు వెనుకపడిందనే చెప్పొచ్చు. ఈ పరిస్థితుల్లోనే ప్రతిపక్షాలు అన్నివైపులనుండి ఆరోపణలు, విమర్శలు మూటకట్టుకుంటున్నది.ప్రాజెక్టుల నిర్వహణ లోనూ నిర్లక్ష్యం కనిపిస్తున్నదని సాగునీటిరంగ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు యాసంగినీ ప్రభావితం చేస్తున్నాయి. నియంత్రణలో వ్యవసాయ శాఖ వైఫల్యం కండ్లకు కడుతున్నది. మార్కెట్‌లో సరైన ధరల్లేక రైతులు నల్లగొండ, యాదాద్రి-భువనగిరి, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్ రైతులు రోడ్లమీదకొచ్చి ఆందోళనలు, ధర్నాలకు దిగారు. ఎప్పటిలాగే కేంద్రంలోని మోడీ సర్కారు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది ఏండ్ల తరబడి చోద్యం చూస్తున్నది. 'నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు' అనేలా ప్రవర్తిస్తున్నది. ఫసల్‌బీమా యోజనలో పసలేకుండా పోయింది. ఈ పథకం అక్కరకురాని చుట్టమైంది. నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డును మంజూరుచేసినా, పసుపు పంటకు కనీస మద్దతు ధరను కేంద్రం ప్రకటించక పోవడం గమనార్హం.

# మహావిషాద కారకులెవ్వరు!

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో సామాన్యభక్తులు అంతమంది మరణించడం, క్షతగాత్రులవడం మహా విషాదాన్ని నింపింది. కుంభమేళాలు, జాతరలు, పుణ్యస్నానాలు కొత్తగా జరుగుతున్నవేమీకాదు. కానీ వీటిపైనున్న విశ్వాసాలు మరింత పెంచి మూఢత్వంలోకి తీసుకువెళు్తన్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఎవరి నమ్మకాలు వారికుంటాయి. అయితే ప్రభుత్వమే ఆ నమ్మకాలను ప్రచారం చేసి ప్రజల్ని పెద్దఎత్తున సమీకరించడం, అలాంటి సమూహ సమ్మర్థంలో తొక్కిసలాటలు చోటుచేసుకుని సామాన్యులు బలి కావటం అత్యంత విషాదకరం. దాదాపు 40కోట్ల మంది ప్రజలు కుంభమేళాకు వస్తారని అంచనావేసిన ప్రభుత్వం దానికి సరిపడ ఏర్పాట్లు, సౌకర్యాలు, జాగ్రత్తలు తీసుకోకపోవటం వల్లనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఇలాంటి మతసమీకరణ క్రతువును తమ రాజకీయ స్వార్థానికి వినియోగించుకోవాలని చూస్తున్నవారూ ఈ నష్టానికి బాధ్యులు. ఒకవైపు అమెరికా ఆర్టిఫిషియల్ ఇంటిజెన్స్ కనుగొని శాస్త్ర సాంకేతికతతో ముందుకుపోతుంటే, మరోవైపు చైనా 'డీప్‌సీక్' తయారు చేసి తన విజ్ఞానానికి పదునుపెడుతున్నది. మనం మాత్రం కాలుష్యపు నీటిలో మునగడం కోసంప్రాణాలనూ పణంగా పెట్టడానికి ముందుకురుకుతున్నాం. పతనం అంచున నిలబడ్డాం. మునగడానికి మనకో మతవిశ్వాసం ఉంది. ముంచడానికొక రాజకీయమూ ఉంది. మునిగి చావడానికి జనాలూ ఉన్నారు. దేవుడు అంటే అందరినీ సమంగా చూస్తాడని కదా అనుకునేది! కానీ వ్యవహారం అలా జరగదు. భక్తుల్లోను వి.ఐ.పి భక్తులూ, వి.వి.ఐ.పి భక్తులూ ఉన్నారు. ఏర్పాట్లలోనూ తేడాలు. సన్యాసులకు, దిగంబర సాధువులకు, సెలబ్రెటీలకు ప్రత్యేక సదుపాయాలు, రక్షణలు. కానీ సాధారణ భక్తుల గోడును వినేవాడెవడు! చివరికి ఆ దేవుడూ వినడు! అందుకే అప్పుడెప్పుడో రచయిత చలం ఇలా అంటాడు. "మీ దేవుడు మీ డబ్బుకి దాసుడు. మీ నంగి పూజలకి, స్వార్థ ప్రార్థనలకీ వశ్యుడు. దొంగభక్త పరాధీనుడు" అని. పాపాలను పోగొట్టే దేవుడు ప్రాణాలను కాపాడలేడా! ఈ సందర్భంగా థేరీగాథల సంకలనంలోని రెండున్నర వేలయేండ్ల క్రితపు బౌద్ధ భిక్షుని పాకృతగాథ గుర్తుకువస్తుంది. ఒకదాని కూతురు నదిలో నీటి కోసం వెళ్లగా అక్కడ ఓ బ్రాహ్మణుడు నదిలో మునగడం చూసి- మేము యజ మానురాలి తిట్లకు, శిక్షలకు భయపడి నదిలోకి రాక తప్పలేదు. కాళ్లూ చేతులు వణికే చలిలో నీవు దేవునికి భయపడి నీటిలో మునుగుతున్నావెందుకు అని ప్రశ్నిస్తుంది. అప్పుడా బ్రాహ్మణుడు నదీస్నానం వల్ల సర్వపాపాలూ హరిస్తాయి. దుష్కర్మల నుండి విముక్తి లభిస్తుంది అంటాడు. దానికి ఆ దాసీ కూతురు అయితే కప్పలు, మొసళ్లు, నీటిపాములు, జలచరాలన్నీ స్వర్గార్హత పొందిన పుణ్యజీవులా? దొంగలు, దుర్మార్గులు, హంతకులు, ఈ నీరు నెత్తిన చల్లుకుంటే వారి పాపాలు తొలిగి పుణ్యాత్ములవుతారా? నీటికి పాపాలను తొలగించే శక్తుంటే, పుణ్యాలనూ కూడా తొలగిస్తుంది. అన గానే నేను తప్పుచేశాను. నన్ను మీరు ఉత్తమ మార్గంలోకి మళ్లించారని బ్రాహ్మణుడు చెబుతాడు.అంత తార్కికంగా ఆలోచించే ప్రజల వారసులు నేడు పర్వదినాల పేరిట నదుల్లో మునగడానికి వెళ్లి మరణిస్తున్నారు. 1954లో జరిగిన మహాకుంభమేళా తొక్కిసలాటలోనూ వేయిమంది జనులు చనిపోయినప్పుడు అంబేద్కర్ అన్నమాటలు నేటికీ వర్తిస్తాయి. "ప్రపంచంలో ఏ దేశంలో కూడా మతం పట్ల ఇంత అంధభక్తి, వెర్రితనం ఉండదు. పాలకులు ఏం చేస్తున్నారు? పేరు అధికారం కోసం జనాల మూఢ నమ్మకాలని వాడుకుంటున్నారు. మతం కోసం ప్రజలు చనిపోతున్నారు. ఎందుకు? వారు గంగలో స్నానం చేస్తే తమ పాపాలు తొలగిపోతాయని నమ్మేలా చేయబడుతున్నారు.దీనికంటే అజ్ఞానం ఏముంటది?" అని వేలెత్తి చూపాడు. అయినా మనం మారలేదు. 'భక్తి రసం తెప్పలుగా మారుతోంది. ద్రయినేజీ స్కీము లేక దేంజరుగా మారుతోంది' కూడా. అంతేకాదు, నేడు భక్తిని, విశ్వాసాన్ని, మతాన్ని రాజకీయాల్లోకి తెచ్చి, మొత్తం భారతదేశ ఆధునిక స్వభావాన్నే మార్చే ప్రయత్నం జరుగుతోంది. ఈ కుంభమేళాలోనే ఫిబ్రవరి2 వసంత పంచమి ఎంతో ప్రాశస్యం కలదని, కావున ఆరోజున భారతదేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చడానికి అవసరమయిన నూతన మనువాద రాజ్యంగాన్ని ఆవిష్కరించబోతున్నామని, సనాతన ధర్మ పండితులు దీన్ని తయారు చేశారని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ గ్రంథాన్ని అందిస్తామని హిందూ రాష్ట్ర సంవిధాన నిర్మాణ కమిటీ వెల్లడించింది. అంటే లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యాంగాన్నే మార్చే ఆలోచనలు కుంభమేళాలో సామాన్యభక్తుల మృత్యుఘోషతో పాటు దృశ్యమవుతున్నాయి. ఇదీ వీరి భక్తిలోని ఆధిపత్య అధికార అనురక్తి. శాస్త్రీయ ఆలోచనలకు, దేశ ప్రగతికి ఆటంకాలుగా పరిణమిస్తున్న ఈ విషయాల పట్ల ప్రజలు చైతన్య యుతంగా ఆలోచించాలి. జరుగుతున్న విషాదాలకు, రాబోయే ప్రమాదాలకు కారకులను గమనించాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.),
PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com